SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

* ఆంధ్ర సచిత్ర వార పత్రిక *
ప్రతి శుక్రవారం
క్రొత్త శీర్షికలతో, వ్యంగ్య చిత్రాలతో,
తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది.
ప్రతివారం తప్పక చదవండి !

ఆంధ్రపత్రిక

ప్రముఖ సాహిత్య మాసపత్రిక
భారతి
చదవండి.

Regd: No. H: 500 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 53, సంచిక 187

విజయవాడ, శనివారం 8-10-1966 THE ANDHRA PATRIKA MORNING *** 6 పుటలు : 10 పైసలు

అభ్యర్థుల నిర్ణయంలో 'రెండు జాబితాల' ధోరణి ప్రమాదకరం

ప్రత్యర్థివర్గానికిముఖ్యమంత్రిహితవు

రాష్ట్ర శ్రేయస్సుదృష్ట్యా స్పర్ధలకు స్వస్తిచెప్పి ఎన్నికలలో కాంగ్రెస్ విజయానికై సమైక్యకృషి చేయాలని బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) మద్రాసు, అక్టోబర్ 7:

స్పర్ధలకు స్వస్తి చెప్పి, గతాన్ని విస్మరించి రానున్న ఎన్నికలలో కాంగ్రెసు విజయానికి సమైక్యంగా కృషి చేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారు నేడు ప్రదేశ్ కాంగ్రెసులోని ప్రత్యర్థివర్గానికి సలహా ఇచ్చారు.

దేశ శ్రేయస్సుకు రాష్ట్రాభివృద్ధికి కాంగ్రెసు సంస్థలో సామరస్యం, సమైక్యతాభావం అత్యంతావశ్యకమని ఆయన అన్నారు.

రానున్న ఎన్నికల సందర్భంలో కాంగ్రెసు అభ్యర్థుల ఎన్నికనుగురించి "రెండు జాబితాల" ప్రస్తావన తేవడం అలాంటి ధోరణులను ప్రోత్సహించటం ప్రమాదకరమనీ, అది విపరీతాలకు దారితీస్తుందనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు.

ముఖ్యమంత్రి పశ్చిమ గోదావరి జిల్లాలో పర్యటన ముగించుకుని నేటి ప్రాతః కాలం హవురా మెయిలులో ఇక్కడకు వచ్చారు.

సెక్రటేరియట్‌లోని ప్రభుత్వ అతిథి గృహంలో "ఆంధ్రపత్రిక" ప్రతినిధికి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో శ్రీ బ్రహ్మానందరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలు, కాంగ్రెసు రాజకీయాలను సమీక్షించి, ఇటీవలి పరిణామాలపట్ల సంతృప్తిని వ్యక్తపరచారు.

ముఖ్యమంత్రి ఇంకా ఇట్లా అన్నారు : "ప్రదేశ్ ఎన్నికల సంఘంలో 11వ స్థానానికి ఎన్నిక జరిగి పోయింది. ప్రజాస్వామ్యానికి విజయం లభించింది. సాధారణ కాంగ్రెసు వాదులు అందరూ సంతోషిస్తున్నారు.

ఎన్నిక ఫలితం పట్ల సర్వత్రా ప్రజలు కూడా హర్షించారు.

నేను పర్యటించిన ప్రాంతాలన్నిటిలోనూ, ఇటువంటి మనిషికోత్సాహమే ప్రజలలోనూ, కాంగ్రెసు వాదులలోను స్పష్టంగా కానవచ్చింది. సెప్టెంబర్ 29తో ఒక అధ్యాయం ముగిసింది. ఇక అందరి దృష్టి రానున్న ఎన్నికలపై కేంద్రీకరించవలసి ఉంది. కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి అందరం సమైక్యంగా, సామరస్యంగా కృషి చెయ్యాలి. ప్రత్యర్థి వర్గం అని పిలువబడే మిత్రులు కూడా దేశ శ్రేయస్సు దృష్ట్యా రాష్ట్రాభివృద్ధి దృష్ట్యా ఎన్నికలలో కాంగ్రెసు మరియు విజయానికి కృషి చేయవలసిందిగా కలవో ఇస్తున్నాను. తద్వారా ఏమి జరిగినా రాష్ట్రానికి, కాంగ్రెసు సంస్థకూ కూడా హానికరం. ఏ వర్గానికి చెందినవారైనప్పటికీ, కాంగ్రెసు వాదులందరూ రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రదేశ్ కాంగ్రెసుకు సంపూర్ణ సహకారం అందజేయ వలసిందిగా కోరుతున్నాను."

ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ, "రెండు జాబితాలు" అంటూ ప్రస్తావించడం అసంతృప్తితో గాక, ప్రమాదకరమైన వ్యవహారం" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. అలాంటి ధోరణులను ప్రోత్సహించడం వివరీత పరిణామాలకు దారి తీయడం కాగలదని ఆయన తీవ్రంగా హెచ్చరించారు.

సాధారణ ఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థులను ఎన్నిక చేసుకునేందుకు నవంబరు 1 నుండి హైదరాబాద్‌లో ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘ సమావేశాలు ప్రారంభ మవుతాయి. నవంబరు 15 లోగానే తన నిఘా కర్తలను కేంద్ర ఎన్నికల సంఘానికి ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల సంఘం పంపుతుందని ఆయన అన్నారు.

ఎన్నికలలో రాష్ట్రంలో మొత్తం 287 శాసన సభ స్థానాలకు, 41 లోక్ సభ స్థానాలకు కాంగ్రెసు పోటీ చేస్తుందని ముఖ్యమంత్రి ప్రకటించారు.

'ఎన్నికల అనంతరమే భూమిశిస్తురద్దుపై నిర్ణయాన్ని తీసుకోవలసి వుంది'

—ముఖ్యమంత్రి అభిప్రాయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) మద్రాసు, అక్టోబరు 7:

ఆంధ్రప్రదేశ్‌లో రానున్న ఎన్నికల అనంతరం ఏర్పడే నూతన రాష్ట్రమంత్రివర్గమే భూమిశిస్తు రద్దు విషయమై నిర్ణయం తీసుకోవలసి వుంటుందని, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ తెలియజేశారు.

మొత్తం రెవెన్యూ పరిపాలనా వ్యవస్థను పునర్వ్యవస్థీకరించవలసిన ఆవశ్యకత ఉన్నదనీ, ఇది క్షుణ్ణంగా పరిశీలించవలసి ఉన్నదనీ ఆయన అన్నారు.

భూమిశిస్తు రద్దు చేయాలంటూ, తమిళనాడు కాంగ్రెస్ సంఘం చేసిన తీర్మానాన్నితాను చూశానని ఆయన చెప్పారు. ప్రస్తుతం భూమిశిస్తు బాధ్యత సహిస్తున్న గ్రామాధికారులను ఇతర అభివృద్ధి కార్యక్రమాలలో వినియోగించవచ్చునని శ్రీ బ్రహ్మానందరెడ్డి అంగీకరించారు.

అయితే ఈ భూమిశిస్తు రద్దు సమస్యలో అనేక ఇతర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని ఆయన అన్నారు. అదేగాక ప్రభుత్వ ఏ అధికారులుంటారనే అదాయాన్ని పటులు కొనే స్థితిలో లేదన్నారు.

రాష్ట్రంలో భూమిశిస్తు రద్దుచేయాలి

శ్రీ లక్ష్మణదాసు విజ్ఞప్తి

చెన్నై, అక్టోబర్ 7 : తమిళనాడు కాంగ్రెస్ కమిటీ, భూమిశిస్తును పూర్తిగా రద్దుచేయాలని తీర్మానించటం ఎంతో ముదావహం ఉన్నదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ లుకలా లక్ష్మణదాసు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకూడా భూమిశిస్తును పూర్తిగా తొలగించాలని విజ్ఞప్తిచేశారు.

ఆంధ్రప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షులు, శైలుల శ్రేయోభిలాషి అయిన శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నచ్చచెప్పి రాష్ట్రంలో భూమిశిస్తు పూర్తిగా తొలగించేటట్లు కృషిచేయగలరని ఆశిస్తున్నానని కూడా శ్రీ లక్ష్మణదాసు తమ ప్రకటనలో పేర్కొన్నారు.

—:o:—

ఒరిస్సా మంత్రుల పోర్టుపోలియోలు

భువనేశ్వర్, అక్టోబర్ 7: ఒరిస్సాముఖ్యమంత్రి శ్రీ సదాశివత్రిపాఠీ, నిన్న తిరిగి తన మంత్రివర్గ సభ్యుల పోర్టుపోలియోలను మార్చివేశారు. ఈ మార్పును గురించి నిన్న సాయంత్రం ఇక్కడొక ప్రకటన వెలువడింది.

పశ్చిమకృష్ణాలో ఉభయ వర్గాల అభ్యర్థులు

విజయవాడ, అక్టోబరు 7: పశ్చిమకృష్ణా జిల్లాలో గల ఒక్క పార్లమెంటు 10 అసెంబ్లీ స్థానాలలో పార్లమెంటు స్థానమునకు డా. కె. ఎల్. రావు కాంగ్రెసు అభ్యర్థిత్వం కోసం దరఖాస్తు దాఖలు చేశారు. అసెంబ్లీ స్థానంలో తిరువూరు నియోజకవర్గంలో హరిజనస్థానానికి కాంగ్రెసులో ప్రత్యర్థి వర్గం తరపున శ్రీయుతులు జరయ్య, అదివారాలయ్యగార్లు పేర్లు విపిస్తున్నాయి. నందిగామ నియోజకవర్గంలో శ్రీయుతులు అడుసుమల్లి సూర్యనారాయణ, మొక్కపాటి వెంకటేశ్వర్లుగారి పేర్లు వినిపిస్తున్నాయి.

ఇగ్గయ్య పేట నియోజకవర్గానికి : ముఖ్యమంత్రివర్గం తరపున శ్రీ సేపల బుచ్చిరామకృష్ణయ్య (కృష్ణి) పేరు ప్రత్యర్థివర్గం తరపున శ్రీ బండి తిరుపతయ్య పేరు వినిపిస్తోంది. ప్రత్యర్థివర్గంవారు ముత్యాలరాజా వారిని తీసుకోవాలని ప్రయత్నం చేస్తున్నట్లు కూడా తెలుస్తోంది.

మైలవరం నియోజకవర్గంనుండి : ముఖ్యమంత్రివర్గం తరపున శ్రీయుతులు వెలగల వెంకటసుబ్బయ్య, లగ్గుపిల్లి మధుసూధనరావు పేర్లు, ప్రత్యర్థివర్గంతరపున శ్రీయుతులు చెన్నుపోలు వెంకటరావు, నుదేటి తిరుపతయ్యగార్ల పేర్లు వినపస్తున్నాయి.

నున్నవరం నియోజకవర్గంనుండి ప్రత్యర్థి వర్గం తరపున శ్రీ మూకల వీరరాఘవయ్య (శ్రీమతి) లంక మునయ్య, చింతమల్లి శాస్త్రిరెడ్డి పేర్లు ముఖ్యమంత్రివర్గంతరపున శ్రీయుతులు వెలివెల సీతారామయ్య, బాస్తి వెంకటేశ్వరరావు గార్ల పేర్లు వినవస్తున్నాయి.

కంపీపాడు నియోజక వర్గంనుండి ముఖ్యమంత్రివర్గం తరపున శ్రీ అక్కినేని భాస్కరరావు పేరు, ప్రత్యర్థివర్గం తరపున శ్రీ నుత్తా రాజారావు పేరు వినవస్తున్నాయి.

తిరువూరు నియోజకవర్గంనుండి ముఖ్యమంత్రివర్గం తరపున శ్రీ కొలాని వెంకటరత్నం పేరు ప్రత్యర్థి వర్గం తరపున శ్రీయుతులు కొర్రిపర్తి మారయ్య, డా. కె. రంగారావుపేర్లు వినిపిస్తున్నాయి.

మైలవరం నియోజకవర్గంనుండి ప్రత్యర్థి వర్గం తరపున శ్రీ సిం. లర్. అప్పారావు పేరు వినిపిస్తోంది. ముఖ్యమంత్రి వర్గంలో యూ స్థానం శ్రీ ఎం. ఆర్. అప్పారావు కే వదిలివేస్తే బాగుంటుందేమో అని ఒక అభిప్రాయం ఉన్నట్లు కనిపిస్తోంది. కాని పోటీ పెట్టాల్సిందే అని యింకో అభిప్రాయం వినిపిస్తోంది. ఈ సందర్భంలో శ్రీ చేటబాయిన పేరు వినిపిస్తోంది. ఇక విజయవాడ వెంచిన రెండు స్థానాలకు ఒక స్థానానికిదా. టి. వి. ఎస్ నరసింహారావు శ్రీ కుందేరు సత్యనారాయణ పేర్లు వినిపిస్తున్నాయి. వీరిద్దరూ నిన్న రాత్రి స్పేషలుగా ముఖ్యమంత్రిని కలుసుకున్నారు.

విజయవాడ మరో నియోజక వర్గానికి శ్రీయుతులు పుచ్చలపల్లి చిట్టి, కాకర్ల భాదరాయణ గుడివాడ పేర్లు వినిపిస్తున్నాయి. శ్రీయుతులు సుబ్బరామయ్య నిన్నటి లోజా అలు దరఖాస్తులను వి. వి. సి. కార్యాలయానికి పంపించారు.

ఈ సందర్భంలో శ్రీ పులుపుల్ల చిట్టి గారి పత్నీ శ్రీమతి భ్రమరాంబగారు కాంగ్రెసు అభ్యర్థిగా ఉంటే బాగుంటుందని కొంత మంది అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది.

—:o:—

పబ్లిక్ వర్క్స్ మంత్రి, అక్టోబరు 6 : భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు ఇక్కడి విందుకు సమీప ప్రధాన కార్యదర్శి ఉథాలాల్ ప్రధాన అతిథిగా విచ్చేశారు.

శాంతియుత సంప్రతింపుల ద్వారా ప్రపంచ సమస్యల పరిష్కారం

భారత్, నేపాల్ ప్రధానులసంయుక్తప్రకటన: వియత్నాం పరిణామాలపట్ల ఆందోళన

న్యూఢిల్లీ, అక్టోబర్ 7:

ప్రాణిక సమగ్రతను, సర్వసత్తాక ప్రతిపత్తిని గౌరవించడం, ఇతరుల వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా వుండడం అనే అంశాల ప్రాతిపదికగా అన్ని అంతర్జాతీయ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోనవలసిన అవసరం వున్నదని భారత్, నేపాల్ ప్రధానమంత్రులు పేర్కొన్నారు.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేపాల్ పర్యటన ముగిసిన సందర్భంగా ఢిల్లీ, ఖట్మాండూలో ఒకేసారి వెలువడిన సంయుక్త ప్రకటనలో పై విషయాన్ని పేర్కొన్నారు.

ఉభయుల ప్రాదేశిక సమగ్రత, సంక్షేమాల పట్ల తమకుగల ఆసక్తిని రెండు దేశాల నాయకులు పునరుద్ఘాటించారు.

వియత్నాంలో ఇటీవల సంభవించిన పరిణామాలపట్ల వారు తమ తీవ్రఆందోళనను వ్యక్తం చేశారు. వియత్నాంపై బాంబుల వర్షాన్ని నిలిపివేయడం ద్వారా శాంతిసంధానాలు జరపడానికి మొదట బాంబుల ప్రయోగాన్ని విరమించడం ముఖ్యమని వారు అన్నారు.

—:o:—

కాంగ్రెస్ టిక్కట్లకై ఇంతవరకు 135 దరఖాస్తులు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 7 : వచ్చే ఎన్నికలలో రాష్ట్ర శాసనసభకు పోటీచేయడానికి కాంగ్రెసు టిక్కెట్ల కోసం ఇంతవరకు ప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి 115 దరఖాస్తులు వచ్చాయని పార్లమెంటరీస్థానాలకు పోటీచేయడానికి 20 దరఖాస్తులు వచ్చాయని వి. సి. సి. అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి నేడిక్కడ తెలియజేశారు.

నరసరావుపేట నుంచి ముఖ్యమంత్రి పోటీ

మానుకోటనుంచి నూకల రాపూరు నుంచి ఎ. సి. ల పోటీ

హైదరాబాద్ అక్టోబరు 7 : ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నరసరావుపేట నియోజకవర్గం నుంచి రాష్ట్ర శాసన సభకు రానున్న ఎన్నికలలో పోటీచేస్తారని తెలుస్తున్నది.

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి తమ ప్రస్తుత నియోజకవర్గం రాపూరు నుంచి ఆహారమంత్రి శ్రీ మూకల రామచంద్రారెడ్డి మానుకోట (వరంగల్లు జిల్లా) నుంచి దేవాదాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మంతెన నియోజకవర్గం నుంచి పోటీచేయగలరని తెలియవస్తున్నది.

ఆహార మండలాలు

ప్రస్తుతపుఏర్పాటుకొనసాగింపు, దక్షిణాదిముఖ్యమంత్రులనిర్ణయం

మద్రాసు, అక్టోబర్ 7 : దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఆహారమండలంగా వున్న ప్రస్తుతపు ఏర్పాటును కొనసాగించాలని ఆంధ్ర, మైసూరు, మద్రాసు ముఖ్యమంత్రులూ, కేరళ గవర్నర్ నేడిక్కడ ఏకగ్రీవంగా తీర్మానించారు.

వచ్చే ఏడాదికి సంబంధించిన ఆహార విధానాన్ని గురించి చర్చించేందుకు కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఏర్పాటు చేసిన సమావేశంలో దక్షిణాదిముఖ్యమంత్రులు, కేరళ గవర్నర్ పాల్గొన్నారు.

—:o:—

ఎర్‌హార్డ్ పర్యటన

బాన్, అక్టోబరు 7:అనుకొన్నదానికంటే ముందుగానే పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ లుడ్విగ్ ఎర్‌హార్డ్ భారత్, పాకిస్తాన్ బర్మా దేశాలు సందర్శించగలరని నేడిక్కడ ప్రకటన జరిగింది.

భూటాన్ రక్షణ భారత్ బాధ్యత

ఖాట్మండూలో ప్రధాని ఇందిర ప్రకటన: చైనా గురించి నేపాల్ నాయకులతోచర్చ

ఖట్మండూ, అక్టోబరు 7 :

భూటాన్ రక్షణ బాధ్యత భారత్‌పైవున్నదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడ చెప్పారు.

భూటాన్‌లోకి చైనా ఆక్రమణ ప్రవేశాలు కొనసాగినట్లయితే భారత్ ఏమి చేయబలచుకొన్నదని విలేకరులు అడిగిన ప్రశ్నలకు భారత ప్రధాని పై విధంగా సమాధానమిచ్చారు.

నేపాల్ రాజు మహేంద్రతోను, మంత్రి మండలి అధ్యక్షుడు శ్రీ సూర్యబహదూర్ థాపాతోను తాను చర్చలు జరిపిన సమయంలో చైనా సరుగ్యులపై నేపాల్ అభిప్రాయాలు భారత దేశపు అభిప్రాయాలు పోలిఉన్నట్లు తాను కనుగొన్నానని ఆమె అన్నారు.

వియత్నాం పరిణామాల్ని అంత మొందించడానికి ఉత్తర వియత్నాంపై బాంబుల ప్రయోగాన్ని నిలిపివేయడం మొదటి చర్య అని ఆమె అభిప్రాయపడ్డారు.

నేపాల్ రాజు మహేంద్ర మంత్రి మండలి అధ్యక్షుడు శ్రీ సూర్యబహదూర్ థాపాతోను చర్చలు జరిపిన సమయంలో చైనా సరుగ్యులపై నేపాల్ అభిప్రాయాలు భారత దేశపు అభిప్రాయాలు పోలిఉన్నట్లు తాను కనుగొన్నానని ఆమె అన్నారు.

సంజీవయ్యతో ఎ.సి.సమాలోచనలు

హైదరాబాద్ అక్టోబర్ 7 : కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య నేటి సాయంకాలం విజయవాడ నుంచి విమానంలో హైదరాబాద్ వచ్చారు.

ఆయనను లేక్‌వ్యూ అతిథిగృహంలో రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి కలుసుకొని కొంతసేపు సమాలోచనలు జరిపారు. పలువురు శాసనసభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు కూడా శ్రీ సంజీవయ్యను నేడు కలుసుకున్నారు.

వచ్చే ఎన్నికలలో శాసనసభకు పోటీచేయాలో లేక లోక్‌సభకు పోటీచేయాలో ఇంకా నిర్ణయించుకోలేదని శ్రీ సంజీవయ్య చెప్పారు.

మాజీమంత్రి శ్రీ శంకర్ దేవ్‌కు కారుప్రమాదం

మొత్తం ముగ్గురికి తీవ్రగాయాలు

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 7 : మాజీ మంత్రి శ్రీ శంకర్‌దేవ్ ప్రయాణం చేస్తున్న కార్లు నేటి తెల్లవారు ఉస్మానియా విశ్వవిద్యాలయం రోడ్డులో లారీతో ఢీకొనడంతో శ్రీ శంకర్‌దేవ్ సహా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

శ్రీ శంకర్‌దేవ్‌కు తలపై బలమైన గాయాలు తగిలాయి. కాలు, చెయి కూడా విరిగింది.

గాయపడినవారిని ఉస్మానియా ఆసుపత్రిలో చేర్చారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తిమ్మారెడ్డి, శ్రీ శంకర్‌దేవ్‌ను పరామర్శించివచ్చారు.

ఆగ్రాలో ప్రశాంతత

ఆగ్రా, అక్టోబరు 7 : రెండు రోజుల పాటు ప్రదర్శనలు, అల్లర్లతో బాగా ఉద్రిక్త వాతావరణంలో గడిచిన అనంతరం ఆగ్రా పట్టణం నేడు ప్రశాంతంగా కనిపిస్తోంది.

పట్టణంలో మరో సంఘటనలు జరుగకుండా వుండేందుకై సమస్యాత్మక ప్రదేశాలలో పోలీసుగస్తీ ఏర్పాటు చేశారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ

ముఖ్యమంత్రి ఢిల్లీ పయనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

మద్రాసు, అక్టోబరు7: ఆయుధ ఉక్కు కర్మాగారం విషయమై సత్వర నిర్ణయం చేయవలసిందిగా కేంద్రప్రభుత్వాన్ని గట్టిగా కోరడానికి వారం రోజుల్లో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ వెడుతున్నారు స్థల నిర్ణయం విషయంలో యిప్పటికే అనవసర జాప్యం చాలా జరిగిందనీ, ఈ కర్మాగారం నిపుణుల సిఫార్సు ప్రకారం విశాఖపట్నంలోనే వెంకోజాపల్లి, ఏక కంటంలో నిర్మించటమే అన్ని ప్రజలకు ఈ ఆలస్యం ఆశాభంగం కలిగిస్తున్నదనీ ఆయన అన్నారు.

పారిశ్రామికంగా బాగా వెనుకబడివున్న ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు కర్మాగారంవంటి బృహత్పథకం అమలు జరపవలసిన ఆవశ్యకత ఎంతైనా వున్నదనీ, సైగాలంగ్లో అమెరికన్ కన్సార్టియం తాలూకు నివుల బృందం అనందిగ్గంగా ఉక్కు కర్మాగార ప్రతిపాదనకు అన్ని విధాల వీలుపట్నమే అనుకైనదనీ వెన్నారని శ్రీ బ్రహ్మానందరెడ్డి గుర్తుచేశారు.

రాష్ట్రచతుర్థ ప్రణాళిక

రు. 650 కోట్లతో రాష్ట్ర చతుర్థ పంచవర్ష ప్రణాళిక సిద్ధమవుతోందనీ, రూపొందించాక, దీనిపై ఢిల్లీలో నవంబర్ 8, 9 తేదీలలో ప్రణాళికా సంఘం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల

(మిగతా 2 వ పేజీలో)

విజయవాడలో పోలీసులకు కమ్యూనిస్టు పికెటర్లకు ఘర్షణ

నల్గురు పోలీసులతోసహా 8 మందికి గాయాలు: 15 మంది అరెస్టు

విజయవాడ అక్టోబరు 7 : భక్కడి సబ్‌కలెక్టర్ కార్యాలయంముందు మితవాద కమ్యూనిస్టులు జరుపుతున్న పికెటింగ్ నేడు తీవ్రరూపం ధరించింది. నేటి పికెటింగ్‌లో 400 మంది పాల్గొన్నారు.

నేటి పికెటింగ్ పోలీసులకు పికెటర్లకు మధ్య స్వల్పసంఘర్షణకు దారితీసింది.

పోలీసుల కథనం ప్రకారం పికెటర్లు నేటి ఉదయం సబ్‌కలెక్టర్ బీవును అటకాయించారు. జరగిన్నరు నాయకులను కలుసుకొని చర్చలు జరపడానికి తాను సిద్ధంగా వున్నానని సబ్‌కలెక్టర్ హామీనిచ్చిన తర్వాత ఆయన కారును ముందుకు కదలనివ్వారు. అతర్వాత రోడ్డుమీద విల్చోని కొన్ని అల్లరిమూకలు పోలీసులపై రాళ్ళు విసరడం ప్రారంభించారు. తద్వారితంగా పల్గురు పోలీసు కానిస్టేబుల్స్ గాయపడ్డారు. పలురు పికెటర్లు కూడా గాయపడ్డారు. వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేశారు.

ఈ సంఘటన తర్వాత 15 మందిని నిర్బంధంలోకి తీసుకొన్నట్లు పోలీసులు చెప్పారు.

పోలీసులు లాఠీఛార్జీ జరిపారని మితవాద కమ్యూనిస్టువర్గాలవారు అంటున్నారు. 400 మందిని పోలీసులు అరెస్టు చేశారని వారు చెబుతున్నారు. కాని పోలీసులు ఈ లాఠీఛార్జీ వార్తను ఖండించారు.

కమ్యూనిస్టులు నేటిరాత్రి పురవీధులలో పెద్దఎత్తున పూలేగింపు జరిపారు. కిలో బియ్యం 60 పైసలకు విక్రయించాలని వీరు కోరుతున్నారు.

నాగిరెడ్డి విమర్శ

విజయవాడ సబ్ కలెక్టరు కార్యాలయం ఎదుట శాంతియుతంగా సత్యాగ్రహం జరుపుతున్న వారిపై లాఠీఛార్జీ జరపటం, అమానుషం, జరుగకూడనిది అని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో అతివాద కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి తీవ్రంగా ఖండించారు.

చాలామంది తలపైన గాయాలు తగిలిన విషయం పోలీసుల నిర్దయను వైఖరిని ప్రదర్శిస్తున్నది అని ఆయన పేర్కొన్నారు.

బియ్యం ధర తగ్గించమని అనటమే ఈ ప్రజాస్వామిక ప్రభుత్వంలో పెద్ద ప్రమాదమైనా తయారైంది అనికూడా ఆయన అన్నారు.

ఈ పాశవిక పద్ధతి బలప్రదర్శనకు ఆంధ్రప్రదేశ్ ప్రజలువిరవద తెలియజేయాలనివియ్యం ధర కిలోగ్రాము 60 పైసలకు తగ్గించాలని బిత్తిడి చేసిందని, శ్రీ నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

—:o:—

ఫిరోజ్ బాద్‌లో పోలీసుకాల్పులు

ఒకని మృతి

ఆగ్రా, అక్టోబరు 7: దుండగాలకు దిగిన విద్యార్థిబృందంపై నేడు ఫిరోజాబాద్‌లో పోలీసులు కాల్పులు జరిపారు.

పోలీసు కాల్పులలో విద్యార్థికాని వ్యక్తిఒకడు మరణించాడని నేడు అందిన తొలి వార్తలవలన తెలుస్తున్నది

ఇదిలావుండగా పట్టణంలో 24 గంటల పాటు కర్ఫ్యూను విధించారు. ఆగ్రాజిల్లా మేజిస్ట్రేటు, సీనియర్ పోలీసు సూపరింటెండెంటు ఫిరోజాబాద్ వెళ్లారు.

వియత్నాంపై చర్చలకు వీలుగా బాంబింగ్ విరమణ

సమితి సర్వప్రతినిధి సభలో భారత్ విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, అక్టోబరు 7:

ఉత్తర వియత్నాంపై బాంబుల ప్రయోగానికి తక్షణమే స్వస్తి చెప్పాలని భారత్ నేడు ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో విజ్ఞప్తి చేసింది.

బాంబుల ప్రయోగం విరమణ జరిగినట్లయితే వియత్నాం సమస్యపై చర్చలకు వీలుగా ఏర్పాటు చేయడానికి ఒక వాతావరణం ఏర్పడగలదని భారత్ పేర్కొన్నది.

భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ సర్వ ప్రతినిధి సభలో ప్రసంగ వ్యవహారాలపై మాట్లాడుతూ పై విజ్ఞప్తిని చేశారు.

వియాయుధీకరణ, అణ్వస్త్రవ్యాప్తి నిరోధం మొదలైన వాటిని గురించి కూడా ఆయన మాట్లాడారు.

నిస్సైనిక మండలంలో గస్తీకి యిబ్బంది

సైగాన్, అక్టోబరు 7: వియత్నాం నిస్సైనిక మండలంలోని తూర్పు రంగంలో ఇంకా భద్రత ఏర్పడలేదని అక్కడ తమ గస్తీకి అనుకూలమైన పరిస్థితులులేవని అంతర్జాతీయ పర్యవేక్షకబృందం నేడు ప్రకటించింది.

ఉత్తర వియత్నామీయుల ఆక్రమణప్రదేశాన్ని విరోధించడానికి అమెరికా దక్షిణ వియత్నాంలో యిటీవలప్రకటించిన బాంబుల ప్రయోగం నిలిచిపోయినప్పటికీ, నిస్సైనిక మండలానికి దక్షిణంగా తీవ్ర పోరాటం సాగుతూనే ఉన్నది.

—:o:—

హెూనాయిడ్, అక్టోబరు 7: హెూనాయిడ్‌లో మిన్న జరిగిన పోటు రాళ్ళపాలై పెద్ద ప్రేలుడు విధ్వంసం జరపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది..

ఆహార మండలాలు

ప్రస్తుతపుఏర్పాటుకొనసాగింపు, దక్షిణాదిముఖ్యమంత్రులనిర్ణయం

మద్రాసు, అక్టోబర్ 7 : దక్షిణాదిలో ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఆహారమండలంగా వున్న ప్రస్తుతపు ఏర్పాటును కొనసాగించాలని ఆంధ్ర, మైసూరు, మద్రాసు ముఖ్యమంత్రులూ, కేరళ గవర్నర్ నేడిక్కడ ఏకగ్రీవంగా తీర్మానించారు.

వచ్చే ఏడాదికి సంబంధించిన ఆహార విధానాన్ని గురించి చర్చించేందుకు కేంద్ర ఆహారమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఏర్పాటు చేసిన సమావేశంలో దక్షిణాదిముఖ్యమంత్రులు, కేరళ గవర్నర్ పాల్గొన్నారు.

—:o:—



కావలయును

శ్రీపొరంగధర కార్మికబాలబాలికలుంన్నట్లయిన సంస్థ రాజమన్ను పేట, రాజమండ్రి.

ఈ క్రింది తెలుపబడిన ఉద్యోగములకు ఆ ఉద్యోగములకు కావలసిన విద్యార్హతలుగల భారతీయులు ఈక్రింది చిరునామాకు దరఖాస్తులు అక్టోబర్ 20తారీఖు లోపల చేరవలయును.

(1) కిండర్‌గార్టన్ ట్రెయినింగ్‌పొందినవారు—2
(2) హెడ్ లాస్ వీవింగ్ — 2
(3) క్లైంబింగ్ అండ్ ఎంబ్రాయిడరీ—2

2, 3 వాటికి దరఖాస్తులు పంపువారు T.T.C. ప్యాసయిఉండవలయును. ప్రాక్టికల్ బాగుగా చెయ్యగలవారై యుండవలయును

(సం.) పీతల సుందరమ్మ, కరస్పాండెంటు.

ప్రింటింగ్ మిషినరి

మా స్టాకు మరియు అమ్మక కైవసము క్రింద రాయున్న పాలిగ్రాఫ్‌జర్మన్ తయారు సిలిండర్ ప్రింటింగ్ మిషినులు మోడల్ OMI-17½"X23½" స్పెషలు—అమ్మకమునకు లభించును. సోల్ ఏజెంట్లు ఇండో — యూరోపా ట్రేడింగ్‌కంపెనీ, కుబేరబిల్డింగ్స్, 21, సంకురామచెట్టి వీధి, మద్రాసు—1 పాకిక వ్రాయగోరదమై నది.

IV వ జడ్జి మద్రాసు స్మాల్ కాజెస్‌కోర్టు

S. C. No. 2580 of 1966

వాది: చోటులాల్ సుంతర్, ప్రొపైటుటర్, సత్యనారాయణ ఫౌండ్రి.

ప్రతివాది: కె. మహబూబ్‌సాహెబ్, కె. నానా సాహెబ్ కుమారుడు, నైన్‌కం., 17/238 సుందరాచార్యులువీధి, పెద్దుబాటూరు. కడపజిల్లా రు. 207—40 మరియు ఖర్చులు రాబట్టుకొనుటకై దావాలైన దావా 14—10—66 తేదీకి వాయిదా వేయబడియున్నది. ఆరోజు ప్రతివాది హాజరు కానియెడల పై దావా ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

మద్రాసు, 7—9—66 } జె. సత్యనారాయణ, వాది తరఫు వకీలు.

నేషనల్ సీడ్సు కార్పొరేషన్ లిమిటెడ్

టెలిఫోన్: నం. 4002
టెలిగ్రాము: (Rajbij)

ఈ దిగువ తెలియపరచిన విత్తనములు త్వరయాత్రచేయుటకు ఉత్సాహవంతులు, పురోగములు అయిన తెలుగు రైతులు కావలెను. ప్రత్యేక పరిచయపరకు ఒకే స్థలములో ఎక్కువ విత్తనములు కండించగల వారిని తీసుకొనుటకు కార్పొరేషను తమ అనుమతి నిచ్చును.

కావలసిన విస్తీర్ణము:

1. హైబ్రిడ్ మొక్కజొన్న 1000 ఎకరములు
2. హైబ్రిడ్ జొన్న 3000 ఎకరములు
3. హైబ్రిడ్ పత్తి (గంటి) 1000 ఎకరములు

కావలసిన విస్తీర్ణము:

[illegible] సంతతము అయిన భూము[illegible] నీటివసరు, నీటిపారుదల [illegible]ను. రైతు విత్తనము[illegible]వలసిన పెట్టుబడి పెట్టు[illegible]యుండవలయును. నేషనల్ [illegible]ను నియమావలి ప్రకారం[illegible]ను. పండించిన విత్తనములు [illegible]షనల్ సీడ్సు కార్పొరేషనువారికే [illegible] సిద్ధముగానుండవలయును. ధర[illegible]తరతర వివరములకై నేషనల్ సీడ్సు కార్పొరేషను వారి యీ క్రింది చిరునామాకు, తమ స్వంత చిరునామా వాసి, తపాలాబిళ్ళ అంటించిన కవరులో వ్రాయవలయును.

చిరునామా:

జనిస్టెంట్సు సీడ్ ప్రొడక్షన్ ఆఫీసరు (హైబ్రిడ్‌సీడ్సు)
నేషనల్ సీడ్సు కార్పొరేషన్ లిమిటెడ్, కొలందరెడ్డి రోడ్డు, విజయవాడ—3.

అమ్మకం లేక అద్దెకు

తెనాలి మార్కెటుసేట 1వ వార్డులోనుమూలు రెండువేల చ. గజములు గల స్థలము నిలువ పాలుకు గాని, కలవ అడితీంకు గాని ఉపయోగపడుచుది అమ్మకమునకు గాని, అద్దెకు గాని ఇవ్వబడును. దాని ప్రక్కన 75 సెంట్ల ఇండ్ల స్థలము గూడా అమ్మబడును. ఎస్. వి. రావు వేంద్రరావు, మార్కెటుసేట, తెనాలి—2.

కావలెను

రూ 55—1—60—2—70 జీతము స్కేలు మరియు ఎలవెన్సులు గల రెండు పబ్లిక్‌వర్క్సు మేస్త్రీ ఉద్యోగములకు అర్హతలుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు యీతరి వివరములు ది. 24—10—1966 తేదీ సాయంత్రం గం. 4—00 లకు లోగా ఈ దిగువ చిరునామావారివద్దకు చేరునట్లు కోరబడుచున్నది. (సం) పి. కామరాజు.

మున్సిపల్ ఆఫీసు గుడివాడ, 6.10.66 | స్పెషల్‌ఆఫీసరుఇన్‌చార్జి గుడివాడ మునిసిపాలిటీ

ప్రకటన

ఇందువలన తెలియజేయునదేమనగా నా విభక్త తమ్ముడయిన బద్దె పూడివెంకారెడ్డికి మనూరు 3 మానములుగా మనస్సు మితములేని పరిస్థితులలో మనూరు 2 మానములక్రింద చెప్పకుండా వెళ్లిపోయెను. నేను ఆతనికొరకు వెతికి రాజుపాలెంవెళ్లి విచారించగా నెల్లూరులో వున్నట్లు తెలిసి అచటికివెళ్లి, ఆతనిని వెంట తీసుకొనివచ్చుటలో ఒంగోలులో వున్నట్లుండి తిరిగి చెప్పకుండా వెళ్లిపోయెను. ఆతనికి ఎవరు గాని అప్పుయిచ్చినగాని, ఆతనివల్ల ఎట్టి వ్రాతలు పొందినను ఎంతమాత్రము చెల్లవు. బద్దెపూడి సుబ్బరామిరెడ్డి కుమార్డు శ్రీరామిరెడ్డి. కోరికపాడు, ఒంగోలుతాలూకా, 5—10—66

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

కర్నూలు గవర్నమెంటు ప్రెస్‌లో నిల్వ అయిన వేస్టు పేపరు మరియు ప్రెస్ కటింగ్సు (మిశ్రమ) స్టాకులను కొనుటకుగాను సీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు, రేటు క్వింటాలు ఒకటికి తెలుపుతూ 28—10—66 వ తేదీ సాయంత్రం 4 గం. లోపల ఈ ఆఫీసు చేరవలయును. టెండర్లు కర్నూలు గవర్నమెంట్ ప్రెస్ డిప్యూటీ డైరెక్టరుగారు 29—10—66 వ తేదీన ఉదయము 11 గంటలకు తెరచెదరు. ప్రతి టెండరుతోపాటు 500 (అయిదు వందల) రూపాయలు ఎర్నెస్ట్ మని డిపాజిట్ కర్నూలు గవర్నమెంటు ప్రెస్ డిప్యూటీ డైరెక్టరుగారి పేరిట ఈ క్రింది అకౌంటుకు జమచేసి పంపవలయును.

S. Deposits & Advances—Part II Doposits not bearing interest—other Deposits etc., Departmental & Incidental Deposits — Civil Deposits Return Deposits—E M. Deposits for purchase and letting of waste paper and Press cuttings Government Press, Kurnool.

ఆంధ్రేతర రాష్ట్రములనుండి వచ్చు ప్రతి టెండరుతోపాటు 500 (అయిదువందల) రూపాయలు ఎర్నెస్టుమని డిపాజిట్ చేయబడిన బ్యాంకు డ్రాఫ్టు కర్నూలు గవర్నమెంటుప్రెస్ డిప్యూటీడైరెక్టరుగారి పేరట పంపవలయును. ఎర్నెస్ట్‌మని డిపాజిట్‌లేకుండా గాని, బ్యాంకు డ్రాఫ్టుగాని లేని టెండర్లు పూర్తిగ నిరాకరింపబడును. మిగిలినవివరములు క్రింది ఆఫీసరువద్దనుండి పొందవచ్చును.

వి యస్. రామస్వామి,
డిప్యూటీ డైరెక్టరు, గవర్నమెంటుప్రెస్, కర్నూలు.

తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీమ్ తుంగభద్ర డామ్ (పి.ఓ.)

(హాస్పేటమార్గం. బళ్లారి జిల్లా)

టెండరు నోటీసు

ఈ క్రింద తెలిసిన పనులకు రిజిస్టర్డ్ కంట్రాక్టర్లనుండి సూపరింటెండింగ్ ఇంజనీరు, తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిక్‌స్కీమ్, తుంగభద్రడామ్ వారిచే 7—11—66 తేదీ సా. 3 గంటల వరకు విడివిడిగా సీలువేసిన టెండర్లు అందుకోబడును.

వరుస నెం.	పని పేరు	పని మనూరు విలువ	టెండరు షెడ్యూలు ఖరీదు	ఎర్నెస్టు మనీ డిపాజిట్	అగ్రిమెంటు నమూనా	పనిపూర్తి చేయు కాలం
1.	రెండు బంట బ్లాకులు (జే. ఇ. టైప్) నివాస గృహములు కట్టుట.	రు. 60,700	రు. 10—30	రు. పై. 1,520	K2	6 నెలలు
2.	గుమాస్తాలకు ఎనిమిది ఫ్లాట్స్ గల ఒక బ్లాకు కట్టుట.	69,000	10—30	1,725	K2	6 నెలలు
3.	గుమాస్తాలకు 4ఫ్లాట్స్ గల ఒకబ్లాకు కట్టుట.	37,000	10—30	925	K2	6 నెలలు
4.	నౌకర్లకు ఎనిమిది బంట బ్లాకుల నివాస గృహములు కట్టుట.	1,17,500	10—30	2,950	K2	6 నెలలు

టెండరు షెడ్యూలు ఖరీదు లంపెసు కొంటరు పద్ధ చెల్లించి పొందిన రశీదు దాఖలు పరచిన, అన్ని పని దినములలో, ఆఫీసు వేళలలో తేది 25—10—1966 నుండి టెండరు ఫారములు, షెడ్యూలు, మరియు స్పెసిఫికేషనులను డ్రాయింగులతో సహా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్, తుంగభద్ర హైడ్రో యిలెక్ట్రిక్ స్కీము, తుంగభద్రడామ్ ఆఫీసు వారినుండి జారీ చేయబడును.

టెండర్లు ఆ సమయములో పిలిచి తెరుచుండు టెండర్లకు ఎదుట 7—11—66 తేదీ సా. 3—30 గంటలకు తెరువబడును.

ఏ కారణములు తెలుపకయే యే టెండరునైనా లేక అన్ని టెండర్లనైనా పూర్తిగా లేక విభాగముగా నిరాకరించు హక్కు సూపరింటెండింగ్ ఇంజనీరు, తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, తుంగభద్రడామ్ వారు రిజర్వు చేసికొనియున్నారు.

ఎస్ బి స్తప్ప,
సూపరింటెండింగ్ ఇంజనీరు, తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, తుంగభద్ర

తంతి : TUNGAHYDEL
పోస్ట్ : 2. Hospet

తుంగభద్ర బోర్డు యాక్కి ఫిషరీస్ యూనిట్‌కు నివాస గృహములు కట్టుట

1.	రెండు బంట బ్లాకులు (జే. ఇ. టైప్) నివాస గృహములు కట్టుట.	60,700	10—30	1,520	K2 6 నెలలు
2.	గుమాస్తాలకు ఎనిమిది ఫ్లాట్స్ గల ఒక బ్లాకు కట్టుట.	69,000	10—30	1,725	K2 6 నెలలు
3.	గుమాస్తాలకు 4ఫ్లాట్స్ గల ఒకబ్లాకు కట్టుట.	37,000	10—30	925	K2 6 నెలలు
4.	నౌకర్లకు ఎనిమిది బంట బ్లాకుల నివాస గృహములు కట్టుట.	1,17,500	10—30	2,950	K2 6 నెలలు

టెండరు షెడ్యూలు ఖరీదు లంపెసు కొంటరు పద్ధ చెల్లించి పొందిన రశీదు దాఖలు పరచిన, అన్ని పని దినములలో, ఆఫీసు వేళలలో తేది 25—10—1966 నుండి టెండరు ఫారములు, షెడ్యూలు, మరియు స్పెసిఫికేషనులను డ్రాయింగులతో సహా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్, తుంగభద్ర హైడ్రో యిలెక్ట్రిక్ స్కీము, తుంగభద్రడామ్ ఆఫీసు వారినుండి జారీ చేయబడును.

టెండర్లు ఆ సమయములో పిలిచి తెరుచుండు టెండర్లకు ఎదుట 7—11—66 తేదీ మ. 3—30 గంటలకు తెరువబడును.

ఏ కారణములు తెలుపకయే యే టెండరునైనా లేక అన్ని టెండర్లనైనా పూర్తిగా లేక విభాగముగా నిరాకరించు హక్కు సూపరింటెండింగ్ ఇంజనీరు, తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, తుంగభద్రడామ్ వారు రిజర్వు చేసికొనియున్నారు.

ఎస్ బి స్తప్ప,
సూపరింటెండింగ్ ఇంజనీరు, తుంగభద్ర హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము, తుంగభద్ర

పాక్-చైనాల ముప్పును ఎదుర్కొనే యత్నం

రక్షణ, విదేశాంగ శాఖలలో ప్రత్యేక విభాగం ఏర్పాటుచెయ్యాలని హైదరాబాద్ సదస్సు సూచన

హైదరాబాద్, అక్టోబరు 7: చైనా, పాకిస్తాన్‌ల వల్ల ఏర్పడిన ముప్పు స్వరూప స్వభావాలను పరిశీలించి, దానిని ఎదుర్కొనేందుకు తగిన మార్గాన్ని కనుగొనడానికి, రక్షణ విదేశ వ్యవహారాల శాఖలలో నిపుణులు విభాగాన్ని ఒకటి ఏర్పాటు చెయ్యాలని, మన విదేశాంగ విధానంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆసియా వ్యవహారాల పరిశోధన సంస్థ సంయుక్తంగా ఏర్పాటు చేసిన సదస్సు నిన్న సూచించింది.

విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ సి. ఎస్. జా ఈ సదస్సుకు 1వ తేదీన ప్రారంభోత్సవం జరిపారు. నిన్న ఇది సమాప్తమైంది.

ప్రపంచ నిరాయుధీకరణకై సర్వ ప్రయత్నాలను సమన్వయం పరచాలని సదస్సు నొక్కి చెప్పింది. శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే అణుశక్తిని వినియోగించాలన్న భారత దేశం కృత నిశ్చయాన్ని సదస్సు ఆమోదించింది.

పాకిస్తాన్‌తో మనకు గల వివాదాన్ని ఏకపక్షంగా పరిష్కరించుకునే వీలులేదని స్పష్టమవుతున్నట్లు సదస్సు పేర్కొన్నది. అయితే ఆ దేశంతో మంతనాలు జరిపేందుకు భారత్ ప్రయత్నం కొనసాగిస్తూనే ఉండాలని, "పరస్పర ప్రయోజనాలు, హుందా తనానికి అనుగుణంగా" చైనాతో మామూలు సంబంధాలను పునరుద్ధరించుకునేందుకు తగిన అవకాశానికై ఎదురు చూడాలని అభిప్రాయ పడింది.

దేశ ఆర్థిక, రాజకీయ సుస్థిరతకు, ప్రగతికి అనుగుణంగా, మన రక్షణ వ్యవస్థను, ఇప్పటికంటే తక్కువ ఖర్చుతో, మరింత కట్టుదిట్టంగా రూపొందించుకునే మార్గాలను అన్వేషించాలని సదస్సు స్థూలంగా అభిప్రాయ పడింది.

విదేశీ సహాయానికి సంబంధించినంత వరకు, దాని యొక్క ఆవశ్యకతను, ప్రయోజనాలను సదస్సు గుర్తించింది. అయితే ఆ సహాయం "స్వావలంబన లక్ష్యం నుంచి మనలను దూరం చేసినట్లయితే" స్వాతంత్ర్యానికి, సార్వభౌమాధికారానికి భంగం కలుగుతుందని నొక్కి చెప్పింది.

చిన్న రాజ్యాలతో ఆర్థిక సహకారాన్ని పెంపొందింపజేసుకోవాలని సదస్సు విజ్ఞప్తి చేసింది.

కొన్ని సంవత్సరాలుగా దేశ ప్రజాసీకం ఎంతగా కృషి చేసినప్పటికీ, "విదేశీ సహాయం మీద ఆధారపడే దోరణి ప్రబలింది"నీ దీనిని నిరోధించక పోయినట్లయితే మన స్వాతంత్ర్యానికి, సర్వతంత్ర స్వతంత్రమైన విదేశాంగ విధానానికి ముప్పు వీళ్ళడ గలదని సదస్సు అభిప్రాయ పడింది. ఈ నాటి పరిస్థితులలో విదేశీ సహాయం అయా రాజ్యాల స్వాతంత్ర్యాన్ని హరించలేని మాట వాస్తవమే అయినా, విదేశీ సహాయాన్ని ఆయా దేశాల విదేశాంగ విధానం దృష్ట్యా పరిశీలించవలసి ఉంటుందని విదేశీ సహాయం జాతీయ ప్రయోజనాలకు తోడ్పడేదిగా ఉండాలని పేర్కొన్నది.

ఈ సందర్భములో ధనిక, నిర్ధనిక దేశాల మధ్య కల అంతరాన్ని తొలగించ వలసిన ఆవశ్యకత కలదని సదస్సు నొక్కి చెప్పింది.

ఉక్కు కర్మాగారంపై కేంద్రం హామీ యివ్వాలి

స్వతంత్రపార్టీ తీర్మానం

హైదరాబాదు, అక్టోబర్ 6 : అందుబాటు ఉక్కు కర్మాగారం నెలకొల్పుటకు నిశ్చయించినప్పుడు, ఆంగ్లో—అమెరికన్ బృందం సూచించిన ప్రకారమే అది విశాఖపట్టణంలోనే నిర్మాణం కాగలదనే స్పష్టమైన హామీని కేంద్ర నాయకులు యివ్వాలని అక్టోబర్ ఒకటి రెండు తేదీలలో జరిగిన రాష్ట్ర స్వతంత్ర పార్టీ వార్షిక సమావేశం ఒక తీర్మానంలో కోరింది.

సమావేశంలో ఆమోదింపబడిన తీర్మానాల సారాంశాన్ని పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ పి. వి. రాజగోపాలరావు నాయుడు పత్రికా ప్రతినిధులకు విడుదల చేశారు.

విశాఖపట్నంలోనే అయుదవ ఉక్కు కర్మాగారం స్థాపన జరుగుతుందని స్వర్గీయ లాల్‌బహదూర్ శాస్త్రి హామీ యివ్వారు. కాబట్టి వాల్గవ ప్రణాళికలోనైనా అయుదవ ప్రణాళికలోనైనా యీ ఉక్కు కర్మాగారాన్ని నిర్మాణం చేయాలని యీ తీర్మానంలో కోరారు.

భారత యువక సమాజ్ రాష్ట్రశాఖ అధ్యక్షులు

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 6 : ఆంధ్రప్రదేశ్ భారత్ యువక సమాజ్ అధ్యక్షులుగా, శ్రీ గుంటుపల్లి వెంకటేశ్వరరావు నియమితులయారు. కేంద్ర పంచాయితీరాజ్ ఈ అధ్యక్షుని పదవికి నియమించింది.

శ్రీ వెంకటేశ్వరరావు ప్రసిద్ధ ప్రజా సేవకులు. కేంద్ర ప్రణాళిక మంత్రి శ్రీ అశోక్‌మెహతా, రాష్ట్ర పంచాయితీరాజ్ వ్యవహారాల మంత్రి శ్రీ పి. వి. జి. రాజు వంటి వారితో సన్నిహితంగా వీరు లోగడ పని చేసి ఉన్నారు. దేశంలో సోషలిస్టు ఉద్యమానికి వీరు తమ కృషి ద్వారా బలం చేకూర్చారు.

లార్డ్ చల్‌ఫంట్ ఢిల్లీ పయనం

నిరాయుధీకరణపై భారత్ నాయకులతో చర్చ

లండన్, అక్టోబర్ 6 : నిరాయుధీకరణకు సంబంధించిన అంశాలపై భారత్ ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకుగాను బ్రిటిష్ నిరాయుధీకరణ వ్యవహారాల మంత్రి లార్డ్ చల్‌ఫంట్ నేడిక్కడనుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.

ఈ చర్చలు అక్టోబర్ 8 నుంచి 10 వ తేదీవరకు జరుగుతాయి. జెనీవా నిరాయుధీకరణ సంఘంలో భారత్ ప్రముఖప్రతినిధిగా నట్టు ఇక్కడ ప్రభుత్వవర్గాలవారు చెప్పారు.

నిరాయుధీకరణ, అణ్వస్త్రవ్యాప్తి నిరోధంపై సమితి సర్వప్రతినిధిసభలో ప్రస్తావనకు వచ్చే కొన్ని సమస్యలను గురించి లార్డ్ చల్‌ఫంట్ ఢిల్లీలో చర్చిస్తారు. వియత్నాం సమస్యపై లార్డ్ చల్‌ఫంట్ చర్చిస్తారని పరిశీలకులు భావిస్తున్నారు.

ఆగ్నేయ ఆసియా: ఉపరాష్ట్రపతి పరిశీలన

కలకత్తా మీదుగా బాంగ్‌కాక్‌కు ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 : తాయ్‌లాండ్, కాంబోడియా, సింగపూర్, మలేషియా, దేశాలలో రెండు వారాల పాటు సుపర్యాయ పర్యటన జరిపేందుకు ఉపరాష్ట్రపతి డా. జాకీర్‌హుస్సేన్ నేటి ఉదయం ఇక్కడి నుంచిబయల్దేరి వెళ్లారు. ఎ. ఎస్. విమానంలో కలత్తా మీదుగా బాంగ్‌కాక్‌కు బయలుదేరి వెళ్లారు.

కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జి. ఎస్. పఠక్, మరికొంత మంది మంత్రివర్గ సభ్యులు, పార్లమెంటు సభ్యులు, దవుత్య ప్రతినిధులు పాలం విమానాశ్రయంలో అయనకు ఘనమైన వీడ్కోలు ఇచ్చారు.

బయలుదేరే ముందు ఉపరాష్ట్రపతి సంక్షిప్తంగా ఒక ప్రకటన చేస్తూ, తాము భ్రమణ పర్యటించ తలచిన దేశాలు "మనకు మంచి మిత్రదేశాలు, గౌరవనీయమైన కరుగు పొరుగు రాజ్యాలు" అని తెల్పారు.

"సముద్ర జలాలు మనలను విడదీయు జాలవు. అవి మనలను సన్నిహితం చేస్తాయి." అని కూడా ఆయన అన్నారు. ఈ దేశాల సందర్శనకై తాము ఆరుర్డాగా ఎదురు చూస్తున్నామని తెల్పారు.

ఉప రాష్ట్రపతి ఇంకా ఇలా అన్నారు : నేను రెండు వారాల పాటు దేశం విడిచి వెడుతున్నాను. తాయ్‌లాండ్, కాంబోడియా, సింగపూర్, మలేషియా, దేశాలు సందర్శించాలని సంకల్పించాను.

ఉక్కు ఫ్యాక్టరీ: ముఖ్యమంత్రి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

ప్రతినిధుల మధ్య చర్చలు జరుగుతాయని ముఖ్యమంత్రి చెప్పదించారు. ఆర్థిక వనరులను, ద్రవ్యధారాలను తదితర అన్ని అంశాలను పరిగణలోకి తీసుకునే ఈ ముసాయిదాను రూపొందించినట్లుఆయన వివరించారు. ముసాయిదాను చర్చించడానికి ఈ నెల 11వ తేదీన హైదరాబాద్‌లోని ప్రభుత్వ సచివాలయంలో రాష్ట్ర ప్రణాళికా సలహా సంఘం సమావేశమవుతుందని ఆయన తెలిపారు.

క్షామ నివారణ

తిరుపతిలో విడిదిలో రాష్ట్రాల ముఖ్య మంత్రులు ఆ మధ్య సమావేశమై క్షామనివారణకు జాతీయ పథకం అమలుచేయాలని చేసిన తీర్మానంపై సత్ఫలితాలు చేకూరినందుకు శ్రీ బ్రహ్మానందరెడ్డి సంతృప్తిని వెలిబుచ్చారు.

ముఖ్యమంత్రి ఇలా అన్నారు : తిరుపతి సభ తీర్మానం ఫలితం అనండి, లేక ఏదయినా అనండి, దేశచరిత్రలో మొట్టమొదటిసారిగా క్షామనివారణ కార్యక్రమం జాతీయరంగంలో అమలు జరుగుతున్నది. ఇందులోనం వాల్గవ ప్రణాళికలో రు. 40 కోట్లు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇతర రాష్ట్రాలతోపాటు ఈ మొత్తంలో తగినంత భాగం లభిస్తుంది. ఈ కార్యక్రమం అమలు జరుగుతున్నకొలదీ ఆ అమలు అభివృద్ధిపబట్టి ఈ మొత్తాన్ని ఇంకా పెంచడానికికూడా అవకాశం ఉంటుంది. ఇందుకు ప్రణాళికా సంఘం కేంద్రప్రభుత్వం అంగీకరించాయికూడా

పంచాయితీ సమితులకు ముఖ్యమంత్రి జవాబిస్తూ గాంధిజయంతినాడు సికిందరాబాద్ కేంద్రంగా నూతన దక్షిణ మధ్య రైల్వే మండలం ఏర్పడడం ముదావహమని ఇరవోలే అయదవ ఉక్కు కర్మాగారంకూడా విశాఖలో స్థాపించబడినట్లయితే ఆంధ్రుల ప్రధానమైన వాంఛలు అన్నీ తీరినట్లేనని అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల అమలులో రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలు అందజేస్తున్న సహకారానికి ముఖ్యమంత్రి తన కృతజ్ఞతను వెల్లడించారు. తమ పర్యటనలో ప్రజలు పట్ల ప్రదర్శించిన ప్రేమాభిమానాలు తమను ముగ్ధుణ్ణి చేశాయన్నారు.

భీమా ఏజంట్ల నిరశన దీక్ష

దేశ వ్యాప్తంగా ఈనెల 14 న ఏర్పాటు

భీమవరం, అక్టోబరు 5: జీవిత భీమా సంస్థ డివిజనల్ బ్రాంచి ఆఫీసులలో ఏజంట్లకు కమిషన్ చెల్లింపులను భీమా దరఖాస్తులు పరిష్కరించటలోను, పట్టాదారులకు బుణములు మంజూరు చేయుట, రద్దయిన పట్టాలు తమలలోకి తెచ్చుట సరెండర్లు, క్లెయిములు చెల్లించుట మున్నగు వివిధవిషయాలలోను మితిమీరిన విలంబన జరుగుతోందని, దీనిపై ఎన్ని ఫిర్యాదులు చేసినా ఎన్ని విజ్ఞప్తులు పంపినా పరిస్థితి చక్కబడ లేదని, అందువల్ల బొంబాయిలోని భారతీ జీవితభీమా ఏజంట్ల సమాఖ్య ఆదేశంపై జీవితభీమా ఏజంట్లు తమ ఆమోదముతో తెలియ జేసేందుకు దేశమందలి సెంట్రల్, జోనల్ డివిజనల్ ఆఫీసుల ఎదుట ఈనెల 14 వ తేదీన నిరాహారదీక్ష పూనాలని నిర్ణయించారు.

ఈ విషయాన్ని జీవితభీమాప్రతినిధుల సంఘం కార్యదర్శి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

ఈ విషయాలన్నిటిని పరిశీలించి తగు నిర్ణయాలు తీసుకునేందుకు భీమా ప్రతినిధులసంఘ సమావేశం ఈనెల 8, 9 తేదీలలో బందరులో జరుగుతోంది.

శ్రీ టి. వెంకట్రావుమధ్య సభను ప్రారంభిస్తారు. మాజీ కేంద్రమంత్రి డాక్టర్ డి. ఎస్. రాజు అధ్యక్షత వహిస్తారు.

విజయవాడలో అదనపు సిటీ బస్సులు

'స్టే' ఉత్తర్వుపై విద్యార్థుల నిరసన ప్రదర్శనం

విజయవాడ, అక్టోబరు 6: విజయవాడ పట్టణంలో ఉన్న రూట్లలో అదనపు సిటీ బస్సులు, నూతన పక్క రూట్లలో నూతన బస్సులు నడవకుండా హైకోర్టులో 'స్టే' ఉత్తర్వుతెచ్చి ప్రజలను ముఖ్యంగా విద్యార్థులను యిబ్బంది కలుగ జేసిన సిటీ బస్సు ఆపరేటర్ల చర్యకు నిరసనగా అన్నిరూట్లలో మరల పెంచిన సిటీ బస్సులను నడపాలి అనికోరుతూ నినాదాలు చేసుకుంటూ విద్యార్థిపక్ష కార్యాచరణ సంఘం ఆధ్వర్యాన ఎన్.ఆర్.ఆర్.అండ్. సి.సి.ఆర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు నిన్న వూరేగింపు ప్రదర్శనం చేశారు.

అమెరికా విదేశ సహాయం బిల్లు

రాజీ ఒప్పందం

వాషింగ్టన్, అక్టోబరు 7: అమెరికా కాంగ్రెసు ప్రతినిధుల సభ సభ్యులు, సెనెట్ సభ్యులు విదేశ సహాయం బిల్లుపై తమ విభేదాలను పరిష్కరించుకుని, 2936 మిలియన్ డాలర్లు పుచ్చుకుందుకు రాజీ తీర్మానానికి వచ్చారు.

అమెరికా విదేశసహాయంబిల్లు గత తొమ్మిది దేళ్లలో ఇంత తక్కువగా ఎప్పుడూలేదు.

ఈ అర్థిక సంవత్సరానికి జాన్సన్ ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లున 443మిలియన్ డాలర్ల మేరకు కోత పెట్టిన ఫలితంగా ఉభయసభల మధ్య పై రాజీ ఒప్పందం కుదిరింది.

పాక్ అసంగత ప్రచారం

భారత్ సమాధానం

న్యూయార్క్, అక్టోబర్ 6 : భారత ప్రభుత్వంపై అసంగతపు ఆరోపణలు చేస్తూ, పాకిస్తాన్ కొనసాగిస్తున్న ప్రచారంపట్ల భారత్ తన విచారాన్ని నేడు వ్యక్తం చేసింది.

సమితి ప్రధాన కార్యదర్శికి భారత్ ప్రతినిధి శ్రీ జి. పార్థసారథి నేడు ఈ విషయమై లేఖను అందజేశారు.

యుద్ధవిరమణ బృందాన్ని బత్తాల్ సరిహద్దు ప్రాంతంలో భారత్ ఉల్లంఘించినట్టు పాక్ ఆరోపించినదానికి జవాబుగా పై లేఖను అందజేశారు.

ఆరోపణను ప్రభుత్వం పరిశీలించిందని, ఈ ఆరోపణ పూర్తిగా అసంగతమని పై లేఖలో పేర్కొన్నారు.

'నేపాల్ పై చైనా ప్రభావం ఏమీలేదు

న్యూఢిల్లీ తిరిగి రాగానే ప్రధాని ఇందిరాగాంధి ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 7: భారతప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేపాల్‌లో మూడురోజుల పర్యటన ముగించుకొని నేడిక్కడకు తిరిగి వచ్చారు. తన పర్యటన విజయవంతంఅయినదని ఆమె పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

చైనావల్ల నేపాల్ ప్రభావితం కాలేదని ఆమె అన్నారు. కొన్ని ప్రాజెక్టుల విషయంలో చైనా నేపాల్‌కు సహాయం చేస్తున్నప్పటికీ చైనావల్ల నేపాల్ ప్రభావితమైనదని తాను చెప్పలేనని ఆమె అన్నారు.

ప్రధానమంత్రికి ఇక్కడ ఘనస్వాగతం లభించింది. కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు, రాష్ట్రపతి పెనిక కార్యదర్శి తనేకు స్వాగతమిచ్చినవారిలో వున్నారు. ప్రధాని ప్రయాణం చేస్తున్న విమానం ఆరగంట ఆలస్యంగా వచ్చింది.

'అమెరికా పరతులకు తలఒగ్గాలి లేదా, ఆహారధాన్యాలుపదులుకోవలి'

శాంతికోసం ఆహారం బిల్లుపై ప్రతినిధుల సభవైఖరి: భారత్‌కు గడ్డుస్థితి

వాషింగ్టన్, అక్టోబర్ 7 :

భారత్ ఇకముందట అమెరికా నుండి ఆహార ధాన్యాల సహాయాన్ని పదులుకోవడం గాని, లేదా, తన సార్వభౌమత్వాన్ని, వాణిజ్య హక్కులకు భంగకరంగా, అవమానకరమైన షరతులకు బేషలడాల్సి పరిస్థితి గాని రావచ్చునని పి. టి. ఐ ప్రత్యేక విలేఖరి సి. రాఘవన్ వ్రాస్తున్నాడు

ఉత్తర వియత్నామ్‌పై, లేదా క్యూబాలతో వాణిజ్య సంబంధాలు నెరపుతున్న దేశాలకు ఆహార ధాన్యాలు సరఫరా కాకుండా అధికార పూర్వకంగా ఎంతో ఖండించేందుకు శాంతికోసం ఆహారపదార్థం బిల్లుపై సవరింపచాలని మొన్న ఇక్కడ జరిగిన అమెరికా ప్రతినిధుల సభ నిర్ణయించబడ్డది.

ఈ సవరణను సభవారు ఆమోదించారు.

ఉత్తర వియత్నామ్‌తో అవసరాల వాణిజ్యం నెరపుతున్న యుగోస్లావియాను, క్యూబాకు బదనాశ వస్తువులు విక్రయిస్తున్న భారత్‌ను ప్రధానంగా దృష్టిలో పెట్టుకుని ఈ సవరణ ప్రతిపాదించబడింది.

ఉత్తర వియత్నామ్, క్యూబాలతో వాణిజ్యం నెరపుతున్న దేశాలకు అమెరికా ఆహార ధాన్యాల సరఫరాను నిషేధించేందుకు 'శాంతి కోసం ఆహార పథకం' బిల్లును ప్రతినిధుల సభ సవరించింది. కాని వాషింగ్టన్ ప్రభుత్వ వైఖరిని సెనెట్ అంగీకరిస్తూ తన అభిప్రాయం ప్రకటించింది. తుదకు, సెనెట్ ప్రతినిధులసభ, సంయుక్త సమావేశంలోరాజీ ప్రతిపాదన రూపొందించబడింది. దీని ప్రకారం హనోయ్, హైదానాలలో అయుధాలు, మందుగుండు సామగ్రి, పెట్రోలు మొదలైన వస్తువుల వాణిజ్యం నెరపుతున్న దేశాలకు ఆహార ధాన్యాల సరఫరా నిలిపి వేయ బడుతుంది.

రాజీ కుదిరిన తర్వాత కూడా,

పాక్, చైనా ఆక్రమిత భూభాగాల స్వాధీనం

స్వతంత్ర విదేశాంగవిధానం అనుసరణ: పి.ఎస్.పి. ఎన్నికల ప్రణాళికలో వివరణ

లక్నో, అక్టోబర్ 7: చైనా, పాకిస్తాన్‌లు ఆక్రమించుకున్న భారత భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకోవ గలమని, ప్రజా సోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం నిన్న ఇక్కడ చేసిన ఎన్నికల ప్రణాళిక ముసాయిదాలో పేర్కొనటం జరిగింది.

నేడు జరుగనున్న పార్టీ జాతీయ మండలి సమావేశంలో ఈ ముసాయిదాను ప్రవేశపెడతారు.

పాక్, చైనాల కుమ్మక్కు పెరుగుతున్నందున, అంతర్జాతీయ వ్యవహారాలు, ఆర్థిక సహాయాలకు సంబంధించినంత వరకు భారత్ పాక్‌లను పాశ్చాత్య, పశ్చిమ ఆసియా, రష్యాలు ఒకే గాటన కట్టుతున్నందున, భారత్ భద్రతకు ముప్పు ఎన్నో రెట్లుగా పెరిగిపోయిందనీ, ఈ అశాంతర పరిస్థితి నెదుర్కొనేందుకు భారత్ సంప్రదాయ సిద్ధమైన ఆయుధాలతోనేకాక, అణ్వాయుధాల విషయంలో కూడా స్వయం సమృద్ధిని పొందిన దానికి ప్రయత్నించాలని ముసాయిదాలో పేర్కొనబడింది.

ద్వితీయ రక్షణ శ్రేణిగా పని చేయటానికిగాను పరిహస్తుల్లో సహకార వ్యవసాయ బృందాలను ఏర్పాటు చేస్తామని పి. ఎస్. పి. హామీ ఇచ్చింది. రక్షణ వస్త్రధారణకు సామ్యవాదం పట్టం కావడం అవసరమని పి. ఎస్. పి. పేర్కొన్నది.

జాతి ప్రధాన ప్రయోజనాలను రక్షించే లక్ష్యం గల స్వేచ్ఛాయుతమైన విదేశాంగ విధానం అనుసరించ బడుతుందని, అగ్ర రాజ్యాల రాజకీయాలలో చిక్కులిన గల సైనిక ఒప్పందాలను పార్టీ వ్యతిరేకించ గలదని ముసాయిదాలో వివరించ బడింది.

గౌరవనీయంగా, వ్యాయంగా శాంతి సాధించాలనే వాంఛను ప్రకటిస్తూ, దురాక్రమణను శాంతి చేయించకుండా చైనాతో ఒక సమస్యకు రావటం జాతీయ ప్రయోజనాలకు అనుగుణమైనది కాదని పి. ఎస్. పి. పేర్కొన్నది. పరిపాలనా సంస్కరణలను ప్రవేశపెడుతూ, ఆదివాసీ విధ్వంసాలను నివారించే ఆదివాసీ వ్యతిరేక ట్రస్టీలను రద్దుచేయడం అనుసరించబడుతుంది, శాసన కోటాలు, కమ్యూనల్ కోటాలు రద్దుచేయటం ప్రభుత్వంలో ప్రమేయం పెట్టు కోవటం చేయగల ఒక వర్గం విధానాలను, ఈ సంస్థానికి కొంత వ్యతిరేకమైనదంటే అధికారం ఇవ్వటం పి. ఎస్. పి. వివరించింది.

మద్యపాన నిషేధం ప్రతినిధులను తిరిగి 'మెక్కి' పరిచేటట్లు 'హోటళ్లకు హక్కు యివ్వబడుతుందనీ, ఎన్నికలకు మూడు వారాలు ముందుగా అభ్యర్థులు రాజీనామా చేస్తారని పి. ఎస్. పి. తెలిపింది.

అంతర్రాష్ట్ర వివాదాలను పరిష్కరించటానికి, ఉన్నతాధికార పరిష్కార్థ సంఘం ఏర్పాటు చేయబడుతుందని ముసాయిదాలో వివరించ బడింది.

ధరల వాణి కార్యక్రమం క్రింద ఎస్. ఎస్. ఎల్. సి. వరకు విద్యార్థులందరికీ ఉచిత విద్య ఏర్పాటు చేయబడుతుందనీ, వివిధ పంక్షలలో నిర్వహించబడే అన్ని మార్కెట్లలోనూ ఒకే రకమైన పరిస్థితులు నెలకొల్పుతామని పి. ఎస్. పి. హామీ యిచ్చింది.

భూటాన్ ఆక్రమణకు చైనా దుష్టసన్నాహం

పి. ఎస్ పి. జనసంఘం నాయకుల విజ్ఞప్తి

లక్నో, అక్టోబర్ 6: వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన భూటాన్‌లోకి లుటీలు చైనా జరిపిన అక్రమ ప్రవేశాల పట్ల తీవ్ర ఆందోళన వెలిబుచ్చుతూ, ఆసియాపై తన ఆధిపత్యాన్ని పెంచుకొన్నదానికి, ముఖ్యంగా రెండు సంవత్సరాల క్రితం భూటాన్ ప్రధాని శ్రీ జిగ్మీడోర్జీ హత్యానంతరం, చైనా సాగిస్తున్న సామ్రాజ్య వాద విస్తరణ తత్వ పథకంలో భాగంగా భూటాన్‌పై చైనా చేస్తున్న దుష్ట సన్నాహం సుప్రసిద్ధమేనని ప్రజాసోషలిస్టు పార్టీ జాతీయ కార్యవర్గం నిన్న తన తీర్మానంలో పేర్కొన్నది.

భూటాన్ విజ్ఞప్తిపై సహాయంలో చర్య తీసుకొని, భూటాన్ భూభాగంపై జరిగిన దురాక్రమణను త్రిప్పి కొట్టవలసిందని కార్యవర్గం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

భూటాన్‌పై దురాక్రమణ జరిగితే అది భారత్‌పై దురాక్రమణగానే భావించటం జరుగుతుందని శ్రీ వాజపాయి 1959లోనే ప్రకటించి ఉన్నారనీ, యిప్పుడు ఆ విధానాన్ని అమలు పరచవలసిన సమయం ఆసన్నమైందనీ కార్యవర్గం పేర్కొన్నది.

బలరాజ్ మధోక్ హెచ్చరిక

ముంబాయి నగర, భూటాన్‌లోకి చైనీయులు అక్రమ ప్రవేశం తాలా "ప్రమాదకరమైన పరిణామ"మని, చైనా ప్రభావాన్ని ఎదుర్కొనటానికి వెంటనే భూటాన్, టిబెట్ సరిహద్దు వద్ద బలగాలను తక్షణ దళాలను ఏర్పాటు చేయాలని జాతీయ జనసంఘం అధ్యక్షులు శ్రీ బలరాజ్ మధోక్ మొన్న కలకత్తాలో పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పారు.

ఈశాన్య రంగంలో మిజో, నాగ నిర్వహణ కార్యకలాపాలతో కలిపి ఆలోచిస్తే, అక్టోబర్ నెలంతా మధ్యలో చైనా పాకిస్తాన్‌లు భారీ దాడికి పథకం వేస్తున్నట్లు గోచరిస్తుందని ఆయన హెచ్చరించారు.

పాక్ చైనాల సన్నద్ధం భారత్ ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం 'అత్మ హత్యా సదృశం'గా ఉన్నదని ఆయన విమర్శించారు.

ఈశాన్య రంగంలో పరిస్థితి ఎదుర్కొనటానికి చైనా సైకోనులిన చర్యలు మానిస్తూ నాగ నిర్వహులతో అన్ని రకాల చర్చలు నిలిపివేసి, తిరుగుబాటు దారులను ఆణచి వేయటానికి భద్రతా దళాలకు స్వేచ్ఛ నివ్వాలనికి విరుద్ధంగా ఉన్నవి.

కంధంపెట్టు (ఖమ్మం) లోను పల్నాడు లోనుకూడ కేంద్ర సహకార బ్యాంకులు, స్పెషల్ ఆఫీసర్ క్రింద పనిచేస్తున్నవి.

ఈ స్పెషల్ ఆఫీసర్ నియామకంలో రాజకీయాలేవీ లేవని, బాగా విచారించగా తెలియవచ్చింది. ఈ ఎనిమిది బ్యాంకులలోను అందు బ్యాంకులు అధికారవర్గం ప్రాబల్యం క్రిందనే ఉన్నవి.

అయితే ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరం ఈ నిర్ణయమును "సర్వరుల పరిపాలన"గా అభివర్ణించారు.

ఇది రాష్ట్రంలో సహకారోద్యమానికి గొడ్డలిపెట్టు అని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికలు జరుపుటకు వీల్లేని పక్షంలో, ప్రస్తుత పాలకవర్గ సభ్యులనే అధికారులనే కొనసాగించవలసి ఉండవలసింది అని ఆయన అన్నారు.

అద్దేపల్లి సత్యనారాయణమూర్తి సేవ

పాలకొల్లులో ప్రముఖుల ప్రశంస: విగ్రహావిష్కరణ

పాలకొల్లు అక్టోబర్ 6: ప్రముఖ కాంగ్రెసు నాయకుడు, త్యాగి, విద్యార్థవరుడు శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి విగ్రహాన్ని పాలకొల్లు పట్టణములో మెయిన్ రోడ్డున జండా చౌక్ వద్ద ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు ఆవిష్కరించారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపిరాజు, శ్రీయుతులు గోకరాజు రంగరాజు, శ్రీ వాసు వెంకట్రామయ్య, పరకాల శేషావతారం, (శాసన సభ్యులు) శ్రీ కలిదిండి విజయరాజు, చక్కెర ఫ్యాక్టరీ అధ్యక్షులు శ్రీ దాట్ల బలరామరాజు (ఎం. పి) శ్రీ ఆర్. రంగమూర్తిరాజు (ఎం. ఎల్. సి) శ్రీ జువ్వాది లక్ష్మయ్యనాయుడు, శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ, జిల్లాలోని కాంగ్రెసు పెద్దలు విన్నులు వేలకొలది ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

సాయంత్రం శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి, శ్రీ బ్రహ్మానందరెడ్డి కేంద్ర ఆహార మంత్రి శ్రీ బి. యస్. మూర్తి, శ్రీ టి. వి. రామయ్య గార్లను బ్రాడీపేట మండి వద్ద గా అలంకరించబడిన రథముపై కూర్చుండబెట్టి పలు రకముల వాద్య బృందములతోను, వేద పఠనములతోను, జయ జయ నినాదములతోను మనోహర పూలతో గీచిన జయజయధ్వనులు సభా వేదిక దగ్గరకు 6—30 సం. లకు చేరుకున్నారు. పురవీధులలో ఇంటింట శ్రీ అద్దేపల్లి వారి హారతులు, పుష్పమాలలతోను మంగళహారతులు పైకమ్మలు పైదానంతో ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన వేదికకు చేరిన తరువాత శ్రీ బి. యస్. మూర్తి సభను ప్రారంభించారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి సన్మాన సభకు అధ్యక్షత వహించారు. శ్రీ టి. వి. రామయ్య (పబ్లిక్ వర్క్స్ శాఖా మాత్యులు) ప్రత్యేక పంచికను ఆవిష్కరించారు. పట్టణములోని పలు సంఘాలు సన్మాన పత్రములు, పూల మాలలు మాతవ పత్రములు వగైరాలతో శ్రీ అద్దేపల్లిని సత్కరించారు. శ్రీ అద్దేపల్లి తనకు చేసిన సన్మానమునకు కృతజ్ఞత తెలియ జేశారు.

పాలకొల్లుకు ముఖ్యమంత్రి రాక

ప్రజల మనస్వాగతం

పాలకొల్లు, అక్టోబర్ 6: ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న ఉదయం ఇక్కడకు విచ్చేసి సందర్శనమవ పాలకొల్లు కో ఆపరేటివ్ అగ్రికల్చర్ అండ్ అర్బన్ బ్యాంక్ యార్డ్ సందర్శించి ఫ్యాక్టరీ పాలక వర్గం వారు చేసిన విందు ఏర్పాటు చేశారు. ఫ్యాక్టరీ అధ్యక్షులు శ్రీ కలిదిండి విజయరాజు పరిపాలనా ఫ్యాక్టరీ అభివృద్ధికి కావలసిన ప్రభుత్వ సహకారాన్ని అభ్యర్థిస్తూ వివరిస్తూ సమర్పించారు. ఫ్యాక్టరీ పీఠాధిపతి సంఘం కూడా వినతి పత్రం సమర్పించింది. ముఖ్యమంత్రి తమ చేయగల్గిన సహకారం చేస్తామని వాగ్దానం చేశారు. తదుపరి శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి గారి పత్రంలో ఏర్పాటు చేసిన బాలల ప్రదర్శనకు అధ్యక్షత వహించారు. అక్కడనుండి 1 గంటకు ఎలమంచిలి కార్మిక సభలో పాల్గొనే నిమిత్తం బయలుదేరి వెళ్లారు. ఎలమంచిలో గ్రామ ప్రజలు బ్రహ్మాండమైన స్వాగతం ఇచ్చి 30 అడుగుల ఎత్తుగల కట్టిన రథముపై పూలేరంపులో సభావేదిక దగ్గరకు తోడ్కొని వెళ్లారు. గ్రామ సర్పంచి రాయుడి కుమారస్వామి తేనీటి విందు ఇచ్చారు. తదుపరి కార్మిక సభలో ఉద్యమించారు.

8 కేంద్ర సహకార బ్యాంకులకు స్పెషల్ ఆఫీసర్‌ల నియామకం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 6: సహకార సంఘాల రిజిస్ట్రారు, రాష్ట్రంలో కేంద్ర సహకార బ్యాంకులు పనిచేయటంకే స్పెషల్ ఆఫీసర్‌లను నియామకంచేశారు.

అక్టోబరు 1వ తేదీనుంచి ఈ నియామకాలు అమలులోకి వచ్చినవి. ఎన్నిక అయిన పాలక వర్గాలు గడువు పూర్తి కావటంవలన, ఈ నియామకం జరిగిందని అధికారిత్యా తెలియవస్తుంది. కడప, చిత్తూరు, హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, వరంగల్లులలోని కేంద్ర సహకార బ్యాంకులపాలకవర్గాల రెండు సంవత్సరాల పదవీకాలం గత సంవత్సరం డిసెంబరు ఈ నిడాది మొదటిలోపే పూర్తి అయిపోయినదనీ. ప్రత్యేక ఉత్తర్వులద్వారా, ఈ కాలపరిమితిని పొడిగిస్తూ రావటం జరిగింది.

ఈ పాలక వర్గాలను ఇలా కొనసాగిస్తే కొత్త "జైలా"ం క్రింద ఎన్నికలు నిర్వహించటం పీఠముడిపడినట్లయితే స్పెషల్ ఆఫీసర్‌లను నియమించటమే విధ్యుక్తం జరిగింది. ప్రస్తుతం అమలులో ఉన్న జైలాలు చట్టానికి విరుద్ధంగా ఉన్నవి.

కంధంపెట్టు (ఖమ్మం) లోను పల్నాడు లోనుకూడ కేంద్ర సహకార బ్యాంకులు, స్పెషల్ ఆఫీసర్ క్రింద పనిచేస్తున్నవి.

ఈ స్పెషల్ ఆఫీసర్ నియామకంలో రాజకీయాలేవీ లేవని, బాగా విచారించగా తెలియవచ్చింది. ఈ ఎనిమిది బ్యాంకులలోను అందు బ్యాంకులు అధికారవర్గం ప్రాబల్యం క్రిందనే ఉన్నవి.

అయితే ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరం ఈ నిర్ణయమును "సర్వరుల పరిపాలన"గా అభివర్ణించారు.

ఇది రాష్ట్రంలో సహకారోద్యమానికి గొడ్డలిపెట్టు అని ఆయన పేర్కొన్నారు.

ఎన్నికలు జరుపుటకు వీల్లేని పక్షంలో, ప్రస్తుత పాలకవర్గ సభ్యులనే అధికారులనే కొనసాగించవలసి ఉండవలసింది అని ఆయన అన్నారు.

ప్రజల ఉద్రేకానికి కారణం ప్రభుత్వచర్యలే

శ్రీ టి. నాగిరెడ్డి ప్రకటన

విజయవాడ, అక్టోబరు 6: ప్రజలపై ఉద్రేకానికి కారణమైనది ప్రభుత్వమే కాని కమ్యూనిస్టుపార్టీ కాదని, యిరోజు సాయంత్రం యిక్కడ గాంధీనగరం సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ శ్రీ తరిమెల నాగిరెడ్డి ప్రకటించారు.

లియ్యం పరుపర ఆహార కార్పొరేషన్‌కు అప్పగించి రేటు సెంటుమాత్రి కారకులు ప్రభుత్వమా? కమ్యూనిస్టుపార్టీయా? అని ఆయన ప్రశ్నించారు.

ఈ సభకు శ్రీ చెన్ను తిరుమలరావు అధ్యక్షత వహించారు. శ్రీ బూరాడ సీతారామయ్య కూడా ప్రసంగించారు.

వ్యాపిల్లీ, అక్టోబర్ 6: శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నేడు కాలుజారి పడినందున అస్వస్థతకు గురి అయి వైద్యుల సలహాపై వారం రోజులపాటు తమ కార్యక్రమాలు రద్దు చేసుకున్నారు.

వియత్నాం సమస్యపై

బ్రిటన్ ప్రతిపాదనలకు రష్యా తిరస్కృతి

అమెరికా షరతులకు సమానాగా వున్నట్లు మాస్కో రేడియో పర్కిన

లండన్, అక్టోబర్ 7: వియత్నామ్‌లో శాంతి పునరుద్ధరణకు, బ్రిటన్ తాజాగా చేసిన ప్రతిపాదనలు ఆమోదయోగ్యంగా లేవని మాస్కో రేడియో నిన్న రాత్రి ప్రకటించింది.

బ్రిటన్‌లో జరుగుతున్న కేబరుపార్టీ సమావేశాలలో వియత్నామ్‌లో శాంతిపథకం షట్సూత్రపథకం ప్రకటించబడింది.

వియత్నామ్ యుద్ధం విస్తరించకుండా నిరోధించేందుకు బ్రిటన్ చేసిన ప్రతిపాదనలు అమెరికా ప్రతిపాదనలకు సరిసమానమే ఉన్నవని మాస్కో రేడియో తన ప్రకటనలో పేర్కొన్నది.

ఉభయపక్షాలవారు ఒకేసారి యుద్ధ చర్యలను తగ్గించాలని బ్రిటన్ ప్రతిపాదించడమంటే, దురాక్రమణదారులు (అమెరికా) దురాక్రమణకు గురి అయినవారిని (వియత్నామ్) ఒకేగాటున కట్టడమే కాగలదని, అందుచేత బ్రిటిషు ప్రతిపాదనలు ఆమోదయోగ్యంగా లేవని మాస్కోరేడియో తన తీర్పుగా తెలియజేసింది.

అమెరికా అధికారవర్గాల వ్యాఖ్య

వాషింగ్టన్, అక్టోబరు 7: వియత్నామ్‌లో శాంతిపునరుద్ధరణకు బ్రిటన్ సూచించిన షట్సూత్ర ప్రణాళిక సూటిగా నిరసిస్తే యూనియన్‌కు వర్తిస్తుందని అమెరికా అధికార వర్గాలవారు నిన్న రాత్రి ఇక్కడ పేర్కొన్నారు.

వియత్నామ్ సమస్యపై సంప్రతింపులు ప్రారంభించేముందు ఈ పరుకుబడిఉపయోగించుకుమా లేదా యుద్ధాన్ని కొనసాగించడమా ఏదో ఒకదాన్ని రష్యా నిర్ణయించుకోవలసి వుంటుందని ఈ వర్గాలవారు అభిప్రాయపడ్డారు.

బ్రిటిషు షట్సూత్రప్రణాళికను విదేశాంగమంత్రి జార్జి బ్రౌన్ నిన్న బ్రిటన్‌లో జరిగిన లేబరుపార్టీ మహాసభలో ప్రకటించారు. ఈ ప్రణాళికపట్ల అమెరికన్ అధికార వర్గాలవారు హర్షం ప్రకటించారు. కాని పథకం పూర్తి వివరాలు సాకల్యంగా పరిశీలించేవరకు దానిపై వ్యాఖ్యానించడానికి విదేశాంగశాఖ అధికారులు నిరాకరించారు.

బ్రిటిషు పథకంలోని కొన్ని ప్రతిపాదనలు అమెరికా కూడా అంగీకరించతగినవేనని అన్నవని ఇక్కడివారు భావిస్తున్నారు. కాని మొత్తం మీద ఈ ప్రతిపాదనలు వాషింగ్టన్ ప్రభుత్వానికి అంగీకారయోగ్యంగానే వున్నట్లు పేర్కొనబడింది.

ఉదాహరణకు, ఉత్తరవియత్నామ్‌నుండి, తన సేనలను, ఆయుధాలు, ఇతరవస్తువులను దక్షిణ వియత్నామ్‌లోకి పంపడాన్ని నిలిపివేసేందుకు హనోయ్ అంగీకరిస్తే, దక్షిణ వియత్నామ్‌లో సైనిక స్థావరాల నిర్మాణం నిర్వహణ కార్యక్రమాన్ని, అదనపు సైనిక దళాలరాలింపును నిలిపివేయడానికి జాన్సన్ ప్రభుత్వం సిద్ధమేనని ఇక్కడి అధికార వర్గంవారు పేర్కొన్నారు.

బ్రిటన్ శాంతి పథకం: కెనడా కృషి

అట్టావా, అక్టోబర్ 7: బ్రిటిషు విదేశాంగ మంత్రి జార్జి బ్రౌన్ సూచించిన శాంతి పథకం ప్రకారం, వియత్నాం సమస్యపై సంప్రతింపులకు సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి సరియైన తరుణం ఏర్పడేలా చేయడానికి కెనడా విదేశాంగ మంత్రి పాల్ మార్టిన్ నిన్న ఇక్కడి పార్లమెంటులో తెలియ జేశారు.

కాని 'ఈ దశలో' సమావేశం ఏర్పాటుకు, అన్ని పక్షాలను అంగీకరింప జేయడం కష్టతరమవ్వగలదని ఆయన అన్నారు.

తాను నేడు న్యూయార్క్ వెళ్లి వియత్నామ్ సమస్యపై సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తోను, బ్రిటిషు విదేశాంగ మంత్రి జార్జి బ్రౌన్‌తోను సంభాషణలు జరుపగలనని ఆయన తెలిపారు.

ఉథాంట్ సమాలోచనలు

న్యూయార్క్, అక్టోబర్ 7: వియత్నాం యుద్ధంతో సంబంధం గల అన్ని పక్షాల ప్రభుత్వాలతో సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిరంతరం సంప్రతింపులు జరుపుతున్నారు.

వియత్నాం సమస్యపై సంప్రతింపులకు సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు ఉథాంట్ కృషి చేస్తున్నారు.

అదు ఏ దేశాలతో సంప్రతింపులు జరుపుతున్నదీ, సమావేశం ఏర్పాటుకు కొనసాగిస్తున్న కృషి ఎంత వరకు ఫలించినదీ చెప్పడానికి ఆయన నిరాకరించారు.

ప్రాన్సు సూచన

పారిస్, అక్టోబర్ 7: విదేశాంగ మంత్రి అమెరికా రెండేళ్ల నడుపులోపే వైదొలగవచ్చునని ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో జరిగిన వ్యవహారాల ఉప సంఘం అధ్యక్షుడు మాక్స్ సూచించినట్లు మాలిచారు.

మిల్ మిషనరీ అమ్మకం

మార్షల్ కంపెనీవారి మార్షల్ స్టీం కోల్డ్ బాయిలరు, మిక్స్‌చర్స్, బాల్ మిల్లులు, యంత్రాలు కలిగి సర్టిఫికెట్లతో పరిస్థితులలోఉన్నవి అమ్మబడును. టోకాల్సులు శీఘ్ర, రేటింగ్ 266; ప్రెషరు 150. పి.వి. రామచంద్రరావు, మారేపల్లి, కాచి-2.

మెషినరీ అమ్మకము

లేత్ మెషిన్, షేపర్, డ్రిల్లింగ్, ప్రెస్సింగ్, మిల్ కెటిలింగ్, గ్రైండింగ్ మరియు వైరా వైరా మెషినరీ అమ్మబడును. వివరములకు: 1)—A. తిరుపతి ఇంజనీర్ వర్క్షాపికి, రాయచోటి, చిత్తూరు—14లోపల సంప్రతించగోరుచున్నది.

ఏజెంట్లు కావలెను

ఇంటి అద్దాలకు, పెయింటింగు మరియు ఫర్నిచర్ మరియు లోపలి అలంకరణలపై ఆకర్షణ పెంచుటకు వీలగు. ఆకర్షణ ఆంటిక్ సెట్లు ప్రచురింపబడి.

NANDI KRITIKO WORKS, P.B.NO. 1019, LUDHIANA—37

ముగ్ధులను చేసే మనోహరత్వము

మనోరంజకమైన మనోహరత్వము...పట్టు యొక్క మరిపించే మృదుత్వము...ఆభరణాలు పెదజల్లే సువర్ణ కాంతులు...

Pearline FRENCH LAVENDER

యొక్క మనోహరమైన పరిమళము. ఇప్పుడు పర్లిన్ ఫ్రెంచ్ లవెండర్ సౌందైన సరిక్రొత్త సీసాలో లభిస్తోంది - సాటిలేని సొగసుతనం గల ఆ సీసా యొక్క మూత మీద మృదువైనది మరియు దాని కార్డన్ అత్యాకర్షణీయమైనవి!

పర్లిన్-ప్యారిస్ ప్రైవేట్ లిమిటెడ్,
పి. ఓ. బాక్స్ నెం. 488, బొంబాయి-1.

KSK-TEL-PFLAV-3

ఈ ఏడు గ్రామీణ నీటి సరఫరాకు రు 4 లక్షలు

గుంటూరు జిల్లా పరిషత్తుచే మంజూరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, అక్టోబరు 6: గ్రామీణ మంచి నీటి సరఫరా పథకం కింద 1966—67 సంవత్సరానికి మంజూరైన 4 లక్షల రూపాయలకు గుంటూరుజిల్లా పరిషత్తు 7 స్థాయీ సంఘం వారు జిల్లాలోని అన్ని మండలాలకు పంపిణీ చేశారు. నిన్న జరిగిన స్థాయీ సంఘం సమావేశానికి కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

కోటప్ప కొండకు శాశ్వత మంచినీటి సరఫరా కలుగజేసేందుకయ్యే రు. 1.16 లక్షల పథకానికి, జిల్లా పరిషత్తు నిధులనుంచి 20 శాతం సమకూర్చడానికి కూడా అంగీకరించారు.

జిల్లా పరిషత్తు ప్రావిడెంట్ ఫండ్ శాఖ నుంచి 1978 వ సంవత్సర రాష్ట్రప్రభుత్వ అభివృద్ధి బుణంలో 98 వేల రూపాయలు పెట్టబడి పెట్టడాన్ని కూడా ఆమోదించారు. రు 24 వేల వ్యయంతో లయోలామిల్ రోడ్డు మరమ్మతు అంచనాను ఆమోదించారు.

ఉండవల్లి గుహలవద్ద 65 వేల ఖర్చుతో మరుగు కాల్వను వంతెన నిర్మించడానికి సమ్మతించారు.

జిల్లా పరిషత్తుకు చెందిన 529 మైళ్ల రోడ్డును పథకాల వారీగా స్టేట్ రోడ్లు స్థాయికి తీసుకు రావడానికి బృహత్ప్రణాళిక తయారు చేయవలసిందిగా కలెక్టర్ శ్రీ వెంకటరత్నం ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీ డి. రామకృష్ణారెడ్డిని అదేశించారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. నాగేశ్వరరావు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఎం. ఎల్. ఎ) శ్రీ ఆర్. వాసిరెడ్డి, శ్రీ జి. అనిమాయణ మహాసేవాకి హాజరయ్యారు. పరిషత్తు కార్యదర్శి శ్రీ జి. వి. రెడ్డయ్య జిల్లా పరిషత్తు రోడ్ల ప్రగతి వివరించారు.

తైచుంగ్ నేటివ్

వరి పండగడం సార్వాపంటలో నష్టం: తణుకు ప్రాంతంలో రైతుల అసంతృప్తి

తణుకు, అక్టోబర్ 6: పెద్ద పంట కాలంలో తైచుంగ్ నేటివ్ వరిపంటకు బైటు అనే అంటు తెగులు సోకి ఆ వ్యాధి చుట్టు పట్ల చేలకు అక్కుళ్ళు, కృష్ణ కాటుకలు (ఖని విస్తారంగా పూడుస్తారు) పాలలకు సోకి ఆ పంటలకు కూడా దెబ్బతీసే మహమ్మారిగా పరిణమించింది. దీనివల్ల ఈ వంగడం ద్వారా పంటకు వచ్చి కొస్తుంది గాని సార్వా పంటకు దీన్ని పాటించం పెద్ద పంటకు పెద్ద దెబ్బ తీంద తయారైంది.

పెనుగలి మునసబు పాలెంలో ఈ పంట పూర్తిగా దెబ్బతిని 12 బస్తాలు మాత్రమే రాలింది. ఎన్నో ఎరువులు వాడితే చివరకు 40 బస్తాలు రావలసిన విత్తనం 12 మాత్రమే అయింది. నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ అధికారి డాక్టరు గుడిపాటి వెంకటాచలం డిప్టీ డైరెక్టరు సీడ్స్ స్టోర్ మోహన్ లాల్, ప్రాజెక్టు ఆఫీసరు డి. వెంకట్రావు నార్సు గత 27వ పెనుగలి అగ్రహారంలో తైచుంగ్ క్షేత్రాలను దర్శించారు. బ్యాక్టీరియన్ 'జ్ఞాటు' రెండు రకాల వంగడాలు జాతీ జీవనాధారమైన అక్కుళ్ళు, కృష్ణ కాటుకలు చేలను వ్యాపించి ఆ పంటను నూరా నాశం చెయ్యడానికి తీవ్రంగా తీవ్రమైనదో రైతులు విచారిస్తున్నారు. గాన ఈ విత్తనం 2వ పంటకు తప్ప సార్వాలో నుంచిని కాదని రైతులు నిర్ణయించుకుంటున్నారు. (స్వ. వి)

ఆ అధిక శక్తికోసం
మైకో
స్పార్క్ ప్లగ్గులు

ఆ అధిక శక్తిని మైకో స్పార్క్ ప్లగ్గులతో మీ ఇంజనులలో ఉంచండి. శక్తివంతమైన మైకో స్పార్క్ ప్లగ్గులు, భారతదేశమున తయారగు కార్లు, మూడు చక్రముల బండ్లు, స్కూటర్లు మరియు మోటారు సైకిళ్ళకు అమర్చబడు మూలోపకరణములకు గాను ప్రత్యేకముగా తయారు చేయబడినవి.

మైకో కృషి ఉత్తమ ఎంపికదారి ప్రయాణ సౌకర్యముంకు

MICO
LICENCE BOSCH

మోటారు ఇండస్ట్రీస్ కం. లిమిటెడ్. బెంగుళూరు

దక్షిణ ప్రాంతమ వ్యాపార వివరాలకై సంప్రదించండి. మోటారు ఇండస్ట్రీస్ కం. లి., 1/155 మౌంట్‌రోడ్, మద్రాసు—2 మరియు హైదరాబాద్ ఆటో సప్లయర్, 49, మహబూబ్ కాలేజ్ రోడ్, సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. భాద్రపద బ. అష్టమి: 1966 సం. అక్టోబరు 8 శనివారం అ. అష్టమి: ఉ.6.3, నవమి: తె. 4.23, శ్రవణము: సా.5.16, వర్జ్యం: 7.8 వరకు దు. 12.50 మొదలు 2.21 వరకు.

1966 సం. అక్టోబరు 9 ఆదివారం అష్టమి: రా. 2.6, నవమి: సా. 4.0 వర్జ్యం: రా. 3.49 మొదలు 5.18 వరకు.



ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
కడుగడు దుష్ప్రయోగము తన మనంబునకగు దా
నొరులకు మి పేయకుమికి
కడాయణము పరమ ధర్మ పదముల కెల్లన్.
(మహాభారతము)

శ్రీవిశ్వావసునామ సం. భాద్రపద బ. అష్టమి: శనివారం

వియత్నాం వ్యవహారం

——:o:——

వియత్నాంలో యుద్ధ వ్యవహారం అన్నది ఆగిపోయి, ఎక్కడ శాంతి స్థాపన నిమిత్తం కృషి ఆరంభం అయితే, ప్రపంచమంతా సంతోషిస్తుంది. కాని ఆ యుద్ధం ఆగలేదు. శాంతిస్థాపనకు మార్గం కన్పించడంలేదు. కొందరు ఇప్పుడు అమెరికా ఉత్తర వియత్నాంపై సాగిస్తున్న దాడులను గనుక ఆపితే, అప్పుడు శాంతిని గురించి ఆలోచించడానికి మార్గం ఏర్పడుతుందనంటున్నారు. ఉత్తర వియత్నాం వారిలోను, దక్షిణ వియత్నాం వారిలోను శాంతికోసం [illegible] మాత్రము వ్యక్తపైనా, తాము అందుకు తగిన విధంగా వ్యవహరించడానికి సిద్ధంగా వున్నామని అమెరికావారు అంటున్నారు. ఉత్తరవియత్నాం వారు శాంతి స్థాపనకు సిద్ధమవుతున్నారనడానికి గుర్తు ఏమిటి? ఈ ప్రశ్నకు ఒక విధంగా సమాధానం చెప్పవచ్చు. ఇప్పుడు ఉత్తర వియత్నాం నిస్సైన్య ప్రాంతాన్ని అతిక్రమించడమే గాక, ఆ ప్రాంతం దుదుగా దక్షిణ వియత్నాంలోనికి సైన్యాలను పంపిస్తున్న అమెరికావారు ఈ అతిక్రమణలు, ఈ అక్రమ ప్రవేశాలు ఆగిపోవాలి అంటున్నారు. అవి ఆగనందువల్ల పరిస్థితి విషమిస్తున్నది. యుద్ధం తీవ్రం అవుతున్నది ఇప్పుడు ఈ యుద్ధం తీవ్రత తగ్గాలంటే ఉత్తర వియత్నాం తాను సాగిస్తున్న ఈ అక్రమ యుద్ధ వ్యవహారాన్ని ఆపివేయవలసి వుంటుంది. కాని అటువంటి ఆలోచన ఏమీ ఉత్తర వియత్నాంకు వున్నట్లు ఇంతవరకు కన్పించడం లేదు.

పోతే అమెరికాయే ఇప్పుడు కొంతవట్టుతో, కొంతవిడుపుతో వ్యవహరిస్తున్నదనడానికి ఆస్కారం కన్పిస్తున్నది. ఇప్పుడు నిస్సైన్య ప్రాంతంపై తాము సాగిస్తూ వస్తున్న విమానాల దాడులను ఆపివేస్తున్నామని అమెరికా వారు అంటున్నారు. ఈ ఆలోచన ఈ నిర్ణయం మంచిది కాదని ఎవరూ అనరు. కాని ఇందుకు తగిన విధంగా ఉత్తర వియత్నాం కూడా వ్యవహరించినప్పుడే ఈ నిర్ణయం చరితార్థమై, తక్కిన మరికొన్ని ఇట్టి నిర్ణయాలను అమెరికా వారు చేయడానికి, తద్వారా శాంతికి మార్గం ఏర్పడడానికి అవకాశం చిక్కుతుంది. మరి అమెరికా వారి ఈ నిర్ణయాన్ని ఉత్తర వియత్నాం ఏమి, చైనా రష్యా ఏమి ఎట్లా చిలకిస్తాయి? ఇది ఏదో పనికి మాలిన ఎత్తు క్రింద భావిస్తాయా? లేక సమిలిపట్ల అమెరికా నిజాయితీని గ్రహించి ఉత్తర వియత్నాం గూడా అందుకు తగినట్లు వ్యవహరించవలసిందిగా సలహా ఇస్తాయా? ఇంతవరకు వియత్నాం విషయంలో అమెరికా చేసిన ప్రతిపాదనను ఈ అన్ని రాజ్యాలు తిరస్కరిస్తూ వచ్చాయి ఈ షరతులు పెడితే వియత్నాంలో శాంతి అన్నది సాధ్యంకాకుండా పోతుంది. అటువంటి షరతులు పెడుతూ వచ్చాయి. అందువల్లనే ఇంతవరకు వియత్నాంలో శాంతికి అనుకూలమైన పరిస్థితి ఏర్పడడానికి అస్కారం తటస్థం కాలేదు. ఇప్పుడు అమెరికా చేసిన ఈ నూతన అనుకూలమైన విధంగా కమ్యూనిస్టు రాజ్యాలు వ్యవహరించగలిగితే, అప్పుడు శాంతి విషయంలో వారి నిజాయితీ అభివ్యక్తం అవుతుంది కాని వటంలో అద్భుత అశాంతికి, యుద్ధం విస్తరిస్తే అందుకు సర్వమైన బాధ్యతను ఆ దేశాలే వహించవలసి వస్తుంది.

——:o:——

నేపాల్‌కు సహాయం

——:o:——

నేపాల్‌తో భారత దేశం సంబంధాలు దినదినాభి వృద్ధి చెందుతున్నాయి. ఇందుకు కారణం మన సంగతి మనం చూచుకుంటూ, వారికి అవసరమైన ఆర్థికాది సహాయాన్ని చేకూర్చడం అన్న విధానాన్ని పెట్టుకోనడమే ప్రధానమైందిగా కన్పిస్తుంది. అంతకు ముందు ఆ దేశ రాజకీయాలలో కూడా కించిత్ సంబంధంవున్నట్లు అప్పుడు అధికారంలో వున్నవారు వ్యవహరించినందువల్ల పరిస్థితులు ఈ ఉభయ దేశాల మధ్యను ఎట్లా విషమిస్తూ వచ్చి వుండినది ఇప్పుడు చెప్పనవసరం లేదు. చరిత్ర వల్ల, అనుభవం చేత అనలు విషయాన్ని అవగాహన చేసుకొని, పరిస్థితులకు అనుకూలంగా వ్యవహరిందడంలో రాజనీతి వున్నదని గ్రహించినంత మాత్రంచేతనే మన ఉభయ రాజ్యాల మధ్య సంబంధాలు అభివృద్ధి చెందుతూ వచ్చాయి.

ఇప్పుడు శ్రీమతి గాంధి నేపాల్ యాత్రవలన సంబంధాలు ఇంకా దృఢపడిగల పరిస్థితి ఏర్పడుతున్నది. మనకన్నా చిన్నవి. మనతో అవసరం కిలిగినవి అయినా దేశాలతో వ్యవహరించగలందులకు ఒక పద్ధతి వుంది. ఆ దేశం అభివృద్ధికి వున్నంతలో సహాయం చేయడం ఆ దేశం రాజకీయ వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా వుండటం — ఇప్పుడు చాలా ప్రధానమైన విషయాలు. శ్రీ నెహ్రూ హయాంలో కూడా భారత్ దేశం నేపాల్‌కు ఆర్థికంగా సహాయం చేసింది. కాని ఆ దేశం రాజకీయాలలో పరోక్షజోక్యం పెట్టుకుంటూ వచ్చినందువల్ల ఆ సహాయం చేసినందువలన ఫలితం కూడా కన్పించకుండా పోయే పరిస్థితి ఏర్పడింది ఆ తర్వాత శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఈ సంబంధాలను బాగుపరచడానికి ఎంతో కృషి చేశారు. ఇప్పుడు శ్రీమతి గాంధీ కూడా శ్రీ శాస్త్రి నేపాల్ ఎట్లా అనుసరించిన విధానాన్ని అనుసరిస్తున్నట్లు చెప్పవచ్చు ఇప్పుడు ఆ దేశానికి 40 కోట్ల రూపాయలు దాకా ఆర్థిక సహాయాన్ని భారత దేశం చేయగలదని శ్రీమతి గాంధీ ప్రకటించడం ఈ విధానంలో ప్రధాన భాగం. ఒక్క నేపాల్ పట్లనే కాక మనకు ఇరుగుపొరుగులలో వున్న మరికొన్ని రాజ్యాల పట్లకూడా ఈరకమైన విధానాన్ని మనం అధికంగా అనుసరించగలిగితే అప్పుడు ఆగ్నేయాసియాలో భారత దేశం తనకు నిజంగా వుండవలసిన స్థానాన్ని స్థాయిని పొందగలుగుతుంది.

రైల్వే ఉత్పత్తి కేంద్రాలు-2

చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్స్

తొలుదేశంలో రైల్వేల ప్రారంభం తూర్పు ఇండియా కంపెనీచేతనే జరిగింది. మొట్టమొదట రైలు మార్గం 1853 ఏప్రిల్ 16 న నిర్మాణం అయింది. రైలుఇంజన్లు, పాటు కనుపరిచిన వివిధ పరికరాలు అన్నింటి యిత్యాదివన్నీ విదేశాలనుండి దిగుమతి చేసుకుంటూవుండేవి. జబల్‌పూర్, అజ్మీర్ రైల్వేవర్క్షాపులలో మాత్రం కొన్నిటిని పరిమిత సంఖ్యలో రైలు ఇంజన్ల ఉత్పత్తి ప్రారంభించడం జరిగింది. అయితే యిది బహుస్వల్పం. మొత్తం 55 సంవత్సరాల కాలంలో యీ రెండు వర్క్షాపులలోనే కేవలం 750 లోకోమోటివ్స్ (ఇంజన్లు) మాత్రమే నిర్మాణం అయినాయి. దేశంలో రైల్వేల అవసరాలు యివి ఏ మూలకుసాలవు. ఇది యిట్లా ఉండగా ద్వితీయ ప్రపంచయుద్ధ కాలంలో విదేశాలనుండి దిగుమతులకు అవరోధం కలిగింది. ఈ పరిస్థితులలో రైల్వే ఇంజన్లు, రోలింగ్‌స్టాక్ ఉత్పత్తిని పారిశ్రామిక ప్రతిపాదికపై ప్రారంభించవలసిన అవశ్యకతను గుర్తించడం జరిగింది. ఈ గుర్తింపు ఫలితంగా ప్రభుత్వ ప్రోత్సాహంతో 'లోకోమోటివ్ ఉత్పత్తి సంస్థ' ఒకటి ప్రారంభించబడింది. కాని టాటాస్‌వారు చక్కగా యీ పనుకు లభించినవారణాన కొన్ని రోజులకే అది మూతబడింది. తదాది యీ విషయమై పలు ఆలోచనలు, పథకాల రచన జరిగాయి. 1939 లో ప్రభుత్వం దయ మించిన నిపుణుల సంఘం అనాటి బి అండ్ ఏ రైల్వేకు సంబంధించిన కాంట్రాక్టర్ వర్క్షాపులో రైలుఇంజన్ల ఉత్పత్తిని ప్రారంభించాలని సిఫార్సు చేసింది. కాని దీనికి ప్రవంచయుద్ధం ప్రారంభంగావడంతో యిది కూడా కార్యరూపం దాల్చలేదు. యుద్ధం ముగిసికనే పశ్చిమబెంగాల్‌లోని మిహిజాం సమీపంలో లోకోమోటివ్‌ల ఉత్పత్తికి కర్మాగారం స్థాపించాలని—1947 లో నిర్ణయించారు. ప్రస్తుతపు యీ చిత్తరంజన్ లోకోమోటివ్‌వర్క్స్‌కు యీ ప్రాంతంలోనే వెంకోల్పారు. ఇది జమ్‌షెడ్‌పూర్‌కు 32 కిలోమీటర్లదూరంలో వున్నది. ఇదంతా బొగ్గు ప్రాంతం.

ఈ ప్రాజెక్టు నిర్మాణం పని, దేశం స్వతంత్రం అయిన పిమ్మట, 1948 మార్చి నెలలో ప్రారంభమైనది. వర్క్షాపులో ఉత్పత్తి మొట్టమొదటి రిపబ్లిక్ దినోత్సవం వాడు—1950 జనవరి 26 న ప్రారంభం అయినది. ఈ కర్మాగారానికి ముగ్రసిద్ధ జాతీయ నాయకుడు స్వర్గీయ దేశబంధు చిత్తరంజన్‌దాసు పేరుపెట్టారు. ప్రారంభంలోనే నేడు దేశబంధు ఒక విగ్రహాన్ని అర్పించాం. శ్రీ చిత్తరంజన్‌దాసు పనిచేసిన క్షేమతి బాసుతిదేవి ప్యాక్టరీలో ఉత్పత్తికి ప్రారంభోత్సవం చేశారు. అదే సంవత్సరం ఏప్రిల్‌లోనే యీ ఫ్యాక్టరీలో తయారయిన మొట్టమొదటి రైలుఇంజన్‌ను అప్పటి రాష్ట్రపతి డా. రాజేంద్రప్రసాద్ స్వయంగా నడిపి ప్రారంభోత్సవం జరిపారు. అప్పుడే ఆయన యీ కర్మాగారానికి "చిత్తరంజన్ లోకోమోటివ్ వర్క్స్" అని నామకరణం చేశారు. దాటివుండి నేటివరకు యీ కర్మాగారం యితర దేశాలుపైతం తుర్వ్యవహరిస్తూ ఉన్నదనే విధంగా దిన దినాభివృద్ధి చెందింది.

చిత్తరంజన్ లోకోమోటివ్‌వర్క్స్ ప్రస్తుతపు మేనేజరు అంధ్రుడైన శ్రీ డి. వి. రెడ్డిగారు మూడు దశాబ్దాలకుపూర్వం రైల్వేలలో అప్రెంటిస్‌గానేరి, స్టీయరింగ్‌పిలో, పరిశోధన విశేషాలతో ప్రధానమైన యీ పనిని అధిష్ఠించగలిగిన ప్రజ్ఞాశీలురు శ్రీ రెడ్డిగారు. విరాడంబరుడు, సౌమ్య కార్మికుని మొదలుకొని ఉన్నతాధికారివరకు అందరికీ తలలో నాలుకగా మెలిగేవ్యక్తి ఈయన. ఫ్యాక్టరీలోని వివిధ భాగాలను శ్రీ రెడ్డిగారే స్వయంగా పత్రికల ప్రతినిధులకు చూపించారు. వివరించారు.

అదిరో యీ కర్మాగారంలో 120 స్టీమ్ లోకోమోటివ్స్, 56 స్టీమ్ బాయిలర్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కాని రాను రాను మారిన పరిస్థితులకు అనుగుణంగా ఉత్పత్తి శక్తిని పెంచుకుంటూ వచ్చారు. దీనితోపాటు యిటీవలికాలంలో డి. సి. ఏ. సి. లోకోమోటివ్స్ ఉత్పత్తి కూడా యీ కర్మాగారంలో జరిగింది. ఇటీవలనే కొత్తగా నిర్మించిన వర్క్షాప్‌లో ఎలెక్ట్రిక్ ట్రాక్షన్ మోటారు పరికరాల ఉత్పత్తి, బ్రాడ్‌గేజ్ డీజిల్ షంటింగ్ లోకోమోటివ్‌ల ఉత్పత్తికూడా మొదలు బాగా వృద్ధిచెందిన జనరల్ మేనేజరు చెప్పారు. రైల్వే విద్యుద్దీకరణకు అవసరమైన గాల్వనైజ్డ్ స్టీల్ స్ట్రక్చర్స్, దాదాపు 6,000 టన్నులమేరకు చిత్తరంజన్‌లోని గాల్వనైజింగ్ ప్లాంట్‌లో తయారవుతున్నాయి. బ్రహ్మాండమైన స్టీల్ పాంట్రీలో, పదివేల టన్నుల 'కాస్టింగ్స్' ఉత్పత్తి అవుతున్నాయి.

ఉత్పత్తి ప్రారంభమైన నాటినుండి యీ ఏడాది ఆగస్టునెలవరకు మొత్తం 2033 లోకోమోటివ్‌లను చిత్తరంజన్ ఉత్పత్తి చేసింది. అందులో ఒక్కొక్క రైలు ఇంజన్ ఖరీదు రు. 7 లక్షలుండేది. ఫ్యాక్టరీ బాగా పాడుకొన్నవిమ్మట, సర్వ వ్యవహారాలు, నిర్వహణ క్రమబద్ధం అయ్యాక యిది రు. 4 లక్షలకు తగ్గించగలిగారు. మరొక విశేషం చిత్తరంజన్‌లో మాటికి 98 శాతం దేశంలో అభివే మిడి నరుకులతోనే ఉత్పత్తి అరుగుతున్నది. 1.9 శాతం మేరకు మాత్రమే విదేశాలనుండి రోలర్ బేరింగులు, ఎక్స్‌ప్రెస్ ఫ్రిక్ రైలర్లు, దిగుమతి చేసుకుంటున్నారు. అయితేనేమి యీ కర్మాగారం పూర్తిగా మాటికి నూరుపాళ్ళు భారతదేశ సాంకేతిక పరిజ్ఞానానికి ప్రతిబింబంగా నిలిచివున్నది.

ఆధునికయుగంలో ప్రపంచమంతా కూడా స్టీమ్ ఇంజన్లస్థానే, డీజిల్, ఎలెక్ట్రిక్ లోకోమోటివ్‌ల నిర్మాణానికి ప్రాధాన్యం యివ్వడం జరుగుతున్నది. భారతదేశంకూడా యీ ఆధునిక శకానికి అనుగుణంగా వ్యవహరించాలి. అందుకనే చతుర్థ ప్రణాళిక అంతానికి దేశంలో పూర్తిగా స్టీమ్‌ఇంజన్ల ఉత్పత్తికి స్వస్తి చెప్పబానికి రైల్వేబోర్డు నిశ్చయించింది. అందువలనే తృతీయ ప్రణాళికాకాలంలో 801 వివిధ రకాల స్టీమ్ లోకోమోటివ్‌లను ఉత్పత్తి చేసిన చిత్తరంజన్ వాలుగన ప్రణాళిక కాలంలో 390 స్టీమ్ ఇంజన్లను మాత్రమే ఉత్పత్తి చేయబానికి కార్యక్రమం చేసుకున్నది. ఇప్పటికే స్టీమ్ లోకోమోటివ్‌ల ఉత్పత్తిని వేలకు 10 కి తగ్గించారు. 1970—71 యీ సంవత్సరాలనాటికి తగ్గిస్తారు. ఆ పిమ్మట అసలు స్టీమ్ ఇంజన్ల ఉత్పత్తి నిరమించటం జరుగుతుంది. ఇదివ ప్రణాళికలో పూర్తిగా ఎలెక్ట్రిక్ లోకోమోటివ్‌ల, బ్రాడ్‌గేజ్ డీజిల్ షంటర్ల ఉత్పత్తి మాత్రమే జరుగగలదు.

ఇప్పటికే చిత్తరంజన్‌లో 82 వి. సి. ఎలెక్ట్రిక్ లోకోమోటివ్‌లు తయారయినాయి. మరికొన్ని నిర్మాణంలో వున్నాయి.

వాలుగన ప్రణాళికాకాలంలో 544 వి. సి. 57 డి. సి. లోకోమోటివ్‌లు నిర్మించటం జరుగుతుందని జనరల్ మేనేజర్ చెప్పడం జరిగింది. చిత్తరంజన్‌లో 1965—66 సం. రం లో ఉత్పత్తి అయిన వి. సి. లోకోమోటివ్ ఖరీదు రు. 13.28 లక్షలు (టాక్సు యిచ్చిన తర్వాతనే పూర్వం). ఇంగ్లండ్‌లో దీనికి మారకం రు. 6 లక్షలు. ఈ లాలాన్ని వాలుగన ప్రణాళిక కాలంలో రు. 2.05 లక్షలకు తగ్గించవచ్చునని అనుకున్నారు. ఈ లోకోమోటివ్‌కు కావాల్సిన ట్రాన్స్‌ఫార్మర్లు భోపాల్‌లోని భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం సరఫరా చేస్తున్నది. వాలుగన ప్రణాళికాకాలంలో యింకా ట్రాక్షన్ మోటార్లు మొదలయిన పలురకాల సామాగ్రులు కూడా యిక్కడ ఉత్పత్తి కానున్నాయి. ఇందుకోసం ఒక కొత్త వర్క్షాప్‌కూడా స్థాపించారు. 1967 జనవరి నాటికి మొట్టమొదటి ట్రాక్షన్ మోటారు ఉత్పత్తి కాగలదు.

ఇదిగాక వాలుగన ప్రణాళికాకాలంలోనే 128 డీజిల్ షంటింగ్ లోకోమోటివ్‌లను నిర్మించడం కూడా జరుగుతుంది.

స్టీల్ ఫౌండీ

చిత్తరంజన్‌లోని స్టీల్ పాంట్రీ మొత్తం భారతదేశంలోనే అధునాతనమైనది. పాలీపాయిందులో 10 వేల టన్నుల స్టీల్‌కాస్టింగ్స్ ఉత్పత్తి కావాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ పాంట్రీలో చిత్తరంజన్‌లో ఉత్పత్తి అయ్యే లోకోమోటివ్‌లకు మామూలుగా కావలసిన కాస్టింగ్‌లు ఉత్పత్తి చేయడమేగాక, వారణాసిలో డీజిల్ లోకోమోటివ్‌లకు కావలసిన 'కాక్' బోగీలనుకూడా ఉత్పత్తి చేయడం ఒక విశేషం.

చిత్తరంజన్ కర్మాగారంలో దాదాపు 8 వేల మంది పనిచేస్తున్నారు. వీరందరికీ గృహవసతి ఏర్పాటు చేయబడింది. వైద్య, విద్య సౌకర్యాలు, సాంస్కృతిక, వైజ్ఞానిక సంబంధమైన అవకాశాలు సంతృప్తికరంగా వున్నాయి. ఏ కొన్నివందలమందో కార్మికులు మాత్రం చిట్టుపక్కల గ్రామాలకు విస్తరిస్తారు.

చిత్తరంజన్‌లో తయారైన మొట్టమొదటి స్టీమ్ లోకోమోటివ్ (1950)

చిత్తరంజన్ లోకోమోటివ్స్‌ను సందర్శిస్తే మనకు ఒక క్రొత్త అనుభూతి కలుగుతుంది. దేశాభివృద్ధికి దీర్ఘనజాలు వేస్తున్న ప్రధాన పరిశ్రమలలో చిత్తరంజన్‌కున్న స్థానం అద్వితీయం. అనుపమానం.

నవంబరు 1 న ఢిల్లీలో విద్యార్థుల ఉరేగింపు

రామ్‌సేవక్ యాదవ్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబరు 6: దేశంలోని యువజనుల కష్టనష్టాలను ప్రకటించేందుకు గాను, నవంబర్ 1వ తేదీన న్యూఢిల్లీలో సంయుక్త నిరసనిస్తు పెద్ది యువజనశాఖ ఆధ్వర్యాన 'విద్యార్థుల పూరేగింపు జరగబోతున్నదని, యస్. యస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ రామసేవక్‌యాదవ్ విన్న యిక్కడ పత్రికా విలేకరులకు గోష్ఠిలో చెప్పారు.

అన్ధ్రప్రదేశ్, బీహార్, మధ్య ప్రదేశ్, ఒరిస్సా, కేరళలలో యువజన సంస్థలు యిందులో పాల్గొంటాయని అయనతెలిపారు.

విద్యార్థుల జీతాలు తగ్గాలని, సరసమైన హాస్టల్, రీడింగ్ రూమ్ సౌకర్యాలు, ఉత్తమబోధన, పరీక్షలకు ఉచితంగా కావాలని విద్యార్థులు కోరుతున్నారని అయన తెలిపారు.

ఈ ఉద్యోగావకాశాలు కన్పించకపోవటం వలనే, అధికులు, రాజకీయవేత్తలు, పెట్టుబడిదారులు ఏలగ జీవితం గడుపుతుండడం విద్యార్థుల అసంతృప్తికి కారణమైందని అయన పేర్కొన్నారు.

ఒరిస్సా శాసనసభకు ప్రతిపక్షాల గలభా

భువనేశ్వర్, అక్టోబర్ 7: ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీ బిజూ పట్నాయక్ విన రాష్ట్ర శాసన సభలో ముఖ్యమంత్రి స్థానం నుంచి సభాపతికి ఏదో విజ్ఞప్తి చేయబోయేటికి ప్రయత్నించగా ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు పెడుతూ పెద్ద గలభా చేశారు.

సభాపతి శ్రీ గదాధర్‌పట్టా ప్రతిపక్ష సభ్యుల అభ్యంతరాన్ని లెక్కచేయకుండా, స్పీకర్ స్థానంలోకి వెళ్లి చెప్పగలిగింది చెప్పమని శ్రీ పట్నాయక్‌ను కోరారు.

శ్రీ పట్నాయక్ మంత్రి స్థానం నుంచి మాట్లాడడం ప్రారంభించగా, అయన పక్షం స్థానానికి వెళ్లలేదంటూ ప్రతిపక్ష సభ్యులు అయనకు అడ్డు తగలడం కొనసాగించారు.

తమకాక స్థానం కేటాయించ వలసినదని చాలా కాలంగా కోరుతున్నప్పటికీ తమకు ప్రత్యేకంగా సీటు కేటాయించలేదని శ్రీ పట్నాయక్ అన్నారు.

సభలోని స్థానాలు పార్టీలు, గ్రూపుల వారీగా కేటాయించటం జరిగిందని, వ్యక్తిగతంగా కేటాయించటం జరగలేదని ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలమణి రథ్రాయ్ చెప్పారన్నారు.

శ్రీ పట్నాయక్ "నిర్వాసిత వ్యక్తి" అని ప్రతిపక్ష నాయకుడు శ్రీ యస్. వి. సింగ్ వ్యాఖ్యానించారు. పార్టీ ముఖ్య కమిటీకి పదవి కూడా నిర్వహిస్తున్న సభాపతి శ్రీ దత్తా శ్రీ పట్నాయక్‌కు ఒక సీటు కేటాయించి ఉన్నట్లయితే ఆయనకు యిబ్బంది తప్పి ఉండేదని అయన అన్నారు.

కార్మికులకు పోలీసులకు ఘర్షణ

126 మందికి గాయాలు: భీవండీలో సంఘటన

బొంబాయి, అక్టోబరు 6: భీవండీలో పమ్మె చేస్తున్న 2 వేల మంది మరమగ్గాల కార్మికులకు, పోలీసులకు మధ్య నిన్నరాత్రి జరిగిన సంఘర్షణ ఫలితంగా 126 మంది కార్మికులు పోలీసు బెత్తాలప్రయోగానికి గాయపడ్డారని పోలీసు వర్గాలవారు చెప్పారు.

ఒక ఇన్‌స్పెక్టర్, నలుగురు సబ్‌ఇన్‌స్పెక్టర్లు 24 పోలీసులుకార్మికులరాళ్లకుగాయపడ్డారు.

భీవండీ పట్టణంలో 144 వ సెక్షన్ అమలులో ఉన్నందున కార్మికులు భారీవారీ గ్రామంలో సమావేశం జరిపి, పూర్తేరీపుగా తిరిగివస్తుండగా భీవండీ శివార్లలో పోలీసులు వారిని వలిపివేసి వెళ్లిపోమ్మని కోరారు. కార్మికులు ఆ ఉత్తర్వు దిక్కరించి రాళ్లు రువ్వడంతో బెత్తాల ప్రయోగం జరవలసి వచ్చిందని పోలీసులు చెప్పారు.



చిత్తరంజన్‌లో తయారైన మొట్టమొదటి స్టీమ్ లోకోమోటివ్ (1950)

స్వరణ్‌సింగ్‌కు పీర్జాదా విందు

చర్చలులేకుండా ముగింపు

న్యూయార్క్, అక్టోబరు 6: పాకిస్థాన్ విదేశాంగమంత్రి శ్రీ పదిపుద్దీన్ పీర్జాదా, భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌కు నిన్న రాత్రి విందు చేశారు. అయితే వారు భారత్ పాక్ సమస్యలు గురించిగాని, మరే యితర సమస్యలు గురించి గాని చర్చించలేదు.

లండన్‌లో శ్రీ స్వరణ్‌సింగ్ శ్రీ పీర్జాదాకు విందు చేశారు. ఆ సందర్భంలో వారిద్దరూ బాగా మాట్లాడుకున్నారు. భారత్ పాక్ సమస్యలపై చర్చించినట్లు తెలిసింది.

శ్రీ పీర్జాదా యిచ్చే విందుకూడా అలాగే జరుగుతుందని శ్రీ స్వరణ్‌సింగ్ అనుకున్నారు గాని, విందుకు లోపలిదాకా ఉపాధ్యక్షులు, పాక్ దౌత్యప్రతినిధి కూడా హాజరైనారు.

విందులాగా జరిగింది. సర్వాదా పూర్వక మైన సంభాషణలు జరిగాయి. అంతేగాని ఏ సమస్యపైనా చర్చ జరగలేదు.

ద్వైపాక్షికమైన చర్చలు జరిగాలని శ్రీ స్వరణ్‌సింగ్ మాటిమ్మాప్పటికీ, విందులో సంబంధాలకు శ్రీ పీర్జాదా అయిష్టతను అయన వెలిపారు.

లేఖలు...

మచిలీపట్నం - విజయవాడ - గుంటూరు రైళ్ళు

అయ్యా,

49 విజయవాడ—మచిలీపట్నం మరియు, 50 మచిలీపట్నం— విజయవాడ ఎక్స్‌ప్రెస్‌లను ఈ సెక్షన్లలో ప్రవేశపెట్టి ఎనూరు 8 సం. లు అయినది. అప్పటినుంచి పరిస్థితుల్లో కాలమానంలో ఇసుమంతయు మార్పులేదు. ఉదాహరణకు ప్రస్తుత కాలమునుబట్టి ఈ 49 ఎక్స్‌ప్రెస్ విజయవాడలో ఉదయము 5—20 నిముసు బయలు దేరి 3 గంటల మాత్రమే ఆగుచు. మచిలీపట్నం 7—45 ని.లకు చేరును. అదనా 2గం.25ని. లలో 50 మైళ్ళు నడుచు నని అంటే తెల్లమగుచున్నది. ప్రస్తుతము సెప్టెంబర్ 3 గం. లలో విజయవాడనుంచి మచిలీపట్నంగాని, మచిలీపట్నం నుంచి విజయవాడకుగాని నడుచున్నది. కాని ఎక్స్‌ప్రెస్ మాత్రము 2 గం. 30 ని.లు మాత్రమునడచును. ఈ ఎక్స్‌ప్రెస్ ఉదయము మద్రాస్, హైద్రాబాద్ మొదలగు రైళ్ళకనెక్షన్లు చూచుకొని బయలు దేరుట వలన, ముఖ్యముగా తపాలుతీసుకొని వచ్చుట వలన, విజయవాడ గుడివాడ మధ్యగల స్టేషన్లలో, మరియు గుడివాడ— మచిలీపట్నం స్టేషన్లలో మధ్యగల వూళ్ళలో తపాలు, ఎక్స్‌ప్రెస్ ఆగుట వలన అంద జేయుటలేదు. ఆ తపాలు అన్నియులర్.టి.సి బస్‌లద్వారావెళ్ళుట సరియైన కాలమునకు చేరక ప్రజలు అనేక ఇబ్బందులకు గురియగుచున్నారు. సాయంత్రం 50 ఎక్స్‌ప్రెస్ మచిలీపట్నంలో 7.05ని లకు బయలు దేరి గం 9—35 నిలకు విజయవాడ చేరును. అప్పటికి మద్రాస్ పోవు మెయిల్ హైద్రాబాద్ పోవు పూరి ఎక్స్‌ప్రెస్, జి.టి మొదలగు అన్ని ముఖ్యమైన రైళ్ళు వెడలి పోవును. ఇట్లు ఆసౌకర్యమగా వేడుటలో అధికారుల ఉద్దేశ్యమేమి? గత సంవత్సరము నుంచి మచిలీపట్నంనుంచి హైద్రాబాద్ పోవు బోగిని 50 ఎక్స్‌ప్రెస్‌కు తగిలించుచున్నారు. కాని ప్రస్తుతం స్టాంటేబుల్ వసుసరించి ఈ హైద్రాబాద్ పోవు బోగిని మధ్యాహ్నం మచిలీపట్నంలో బయలుదేరు రైలుకు 14—30ని.ల రైలుకు తగిలించి, విజయవాడలో రాత్రి 7—45ని.లకుబయలుదేరు పూరి హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌కు తగిలించుచున్నారు. అనగా మచిలీపట్నంనుంచి, విజయవాడకు 5—30 ని.లకు 490 ప్యాసింజరు చేరిన తర్వాత 2గంటల విజయవాడలో ఆ హైద్రాబాద్‌లో కూర్చొనవలయునన్నమాటే అనగా మధ్యాహ్నం 2—30 నిలకు మచిలీపట్నంనుంచి హైద్రాబాద్‌కు పోవు ప్రయాణీకుడు మరునాడు 7 గం లకుహైద్రాబాద్. చేరును. అనగా ప్రయాణ కాలము 17 గంటలు. మచిలీపట్నంనుంచి హైద్రాబాద్‌కు అదే ఆర్.టి.సి.బస్ అయితే మచిలీపట్నంలో రాత్రి 8 గంటలకు బయలు దేరితే ఉదయము 5 గంటలకు చేర్చుంది. పాని బస్ 9గంటలు అయితే, కనీసంకైనా 10గాని 11 గంటలు అయితే విజయవాడకుడ్డైనా కొంత పోదిమి పట్ట గలదనుకుంటాను. కాని 17గంటలు అయితే ఏమా! అదేవిధముగా హైద్రాబాద్ నుంచి రాత్రి 8 గంటలకు పూరిఎక్స్‌ప్రెస్ బయలు దేరును. ఆ రైళ్ళకు మచిలీపట్నం బోగిని తగిలించు చున్నారు. అది విజయవాడకు ఉదయము 5—30 నిలకు చేరును. మచిలీపట్నం వచ్చు 49 ఎక్స్‌ప్రెస్ 5—20 నిలకు బయలుదేరి వచ్చి చేరును. ఇట్లు 10 ని లలో కనెక్షనును వదలి వేయుటలో అంతరార్థమేమిటియున్నది. ఆ మచిలీపట్నం లోని తరువాత విజయవాడలో బయలుదేరు 485 నెం. ప్యాసింజరుకు (7—25 ని.లకు) తగిలింతురు. అది మచిలీపట్నం 11 గం. 10ని. లకుచేరును. ఇదేలను హైద్రాబాద్ నుంచి మచిలీపట్నము 15 గం. లు అయినది. రాత్రి హైద్రాబాద్‌లో బయలు దేరుకొని 8 గం. లకు పూరి ఎక్స్‌ప్రెస్‌లో మచిలీపట్నం చేరి, మరల మచిలీపట్నం — విజయవాడ గుంటూరు — మధ్యతపాలా సర్వీసులు నడచును. ఈ రైలు సమయాలు 4 గం. లకు గుడివాడ చేరుట వలన మచిలీపట్నం— గుడివాడ,గుడివాడ చుట్టు ప్రక్కల నుంచి పోవు తపాలు అన్నియు 2 గం. లకే సమీందుచుండుట వలన ప్రజలకు అసౌకర్యముగా నున్నది. ఇంతకు ముందు మచిలీపట్నంలో సాయంత్రం 4—10 ని. లకు బయలుదేరే రైలులో తపాలు వెళ్ళుట వలన ఏ మాత్రము సౌకర్యముగా లేదు. దీని తర్వాత నెం. 50ఎక్స్‌ప్రెస్‌లో మెయిల్ కొన్నవుతలేనందున తపాలు వెళ్ళుటలేదు. కావున ఈ పైన ఉదహరించిన అసౌకర్యములను రైల్వే అధికారులు వెంటనే గుర్తించి, వీలయినంత త్వరలో కింది మార్పులు అమలు లోనికి తీసుకుకు రావాలని కోరుచున్నాను.

(1) 49 నం. విజయవాడ మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్సు, తపాలు గల స్టేషనులలో మాత్రము అవుమా హైద్రాబాద్—మచిలీపట్నం బోగిని తగిలించికొని విజయవాడలో ఉదయము 6—30 గం. లకు బయలు దేరి మచిలీపట్నం 9 గం. లకు చేరునట్లుచేయుట,

(2) మచిలీపట్నం నుంచి బయలు దేరు నంబరు 50 మచిలీపట్నం— విజయవాడ ఎక్స్‌ప్రెస్సు రాత్రి 7—05 ని. లకు బదులు సాయంత్రం 4—15 గం.కు బయలుదేరునట్లు, విజయవాడ 6—45 ని. లకు చేరునట్లు, త

నేపాల్ కు రు.10 కోట్లు భారత్ సహాయం

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటన : సుందరిజల్ ప్రాజెక్టుకు ప్రారంభోత్సవం

ఖట్మాండు, అక్టోబర్ 6: నేపాల్ మూడవ పంచవర్ష ప్రణాళికకు మొత్తం 40 కోట్ల రూపాయల సహాయం భారత్ అందజేయుగలదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ప్రకటించారు.

భారత్ సహాయంతో నిర్మించిన సుందరిజల్ ప్రాజెక్టుకు శ్రీమతి గాంధి ప్రారంభోత్సవం చేస్తూ పై విధంగా తెలిపారు. నేపాల్‌లో నెంకొల్పే కాగితం ఫ్యాక్టరీకి యంత్రాలు సప్లయిచేయగలమనికూడా భారత ప్రధాని వాగ్దానంచేశారు. నేపాల్ . కాగితం ఉత్పత్తిచేసినప్పుడు మిగులు నిల్వను భారత్ కొనుగోలు చేయగలదనికూడా ఆమె చెప్పారు.

త్రిభువన్ లో నెలకొల్పే జలవిద్యుత్ ప్రాజెక్టు భారత్ అప్పగించినకూడా ఆమె మూడిం చారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయిన తర్వాత 68 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలదని ఐక్యరాజ్యసమితి ఇటీవల జరిపిన సర్వేలో వెల్లడయింది. నేపాల్‌లో ఉత్పత్తి అయ్యే మిగులు విద్యుచ్ఛక్తినికూడా భారత్ కొనుగోలు చేయగలదని శ్రీమతి ఇందిరాగాంధి వెల్లడించారు.

భారత్ తోడ్పాటుతో 126 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన సుందరిజల్ పంచితో సరళర ప్రాజెక్టు పరస్పర ప్రయోజనం కోసం ఉద్దేశించి భారత్—నేపాల్ ఆర్థికసహకారానికి మరొక ప్రతీక అని ఆమె చెప్పారు.

భారత్—నేపాల్ మైత్రి, ఈ ప్రాజెక్టు ద్వారా నేలరాతిమంది గృహాలకు ప్రవహించే నీరు అని "ప్రవహించేది", "తియనిది" అని ఆమె అభివర్ణించారు.

ఈ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి రాజ మంత్రి, రాకుమారుడు వీరేంద్ర హాజరైనారు.

ఇప్పుడు శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటించిన సహాయం గత అయిదేండ్లలో నేపాల్‌కు భారత్ ఇచ్చినదానికంటే రెట్టింపు ఉండనుంది.

నేపాల్‌లో జాతీయ ఉత్పత్తి ఫ్యాక్టరీ స్థాపనకు లేదా వాగ్దానం చేసింది కాని, సాంకేతిక ఇబ్బంది దృష్ట్యా ఇది ఆర్థికరీత్యా సాధ్యం కాదన్న ఉద్దేశంతో. ఈ ప్రతిపాదన విరమించుకున్నది.

అప్పటినుంచి ఇతర మిత్ర దేశాలనుంచి జాతీయతంత్రాగారనిర్మాణంలోను, బకపెమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణంలో సహాయం పొందడానికి నేపాల్ యత్నిస్తున్నది.

[illegible] ప్రాజెక్టు ప్రారంభోత్సవం సందర్భంలో శ్రీమతి ఇందిరాగాంధి తన ఉపన్యాసంలో కొనుగోలు, నీరువంటి సహజ వనరులు (ఎలుకు కలిగే ప్రయోజనాలు, వాటిలు గురించి ప్రస్తావించారు.

కొన్ని రోజుల క్రితం బొంబాయిలో వర్షాలు ఆలస్యం కావడంవల్ల నీటి కొరత ఏర్పడుతుందేమో, కాగా బీహార్‌వంటి ప్రాంతాలలో వరదలు ముంచెత్తి, అపార నష్టం కలిగించినవని ఆమె తెలిపారు. బీహార్‌వరద ప్రాంతాలను తాను పరిశీలించేటప్పుడు నేపాల్ ప్రాంతం కూడా మునిగివున్న విషయం తాను కనుగొన్నా ఏ ఆమె చెప్పారు. వాటిని దృష్టిలో పెట్టుకొని మానవ ప్రయోజనంకోసం నీటి ప్రవాహాన్ని ఆదుపులో పెట్టవలసి ఉందని ఆమె అన్నారు.

భారత్‌చేపట్టనకోసి,గండక్‌వంటిభారత్—నేపాల్ సంయుక్త పథకాలను గురించి ఆమె ప్రస్తావిస్తూ నీటిని సద్వినియోగం పూర్తిచేయడం ఉందన్నారు. నేపాల్‌ను అభివృద్ధిచేయడానికి భారత—నేపాల్‌లు చేస్తున్న కృషికి ఈ మందరిజల్ ప్రాజెక్టు మరొక ప్రతీక అని ఆమె వివరించారు.

నేపాల్‌కు భారత్ ఆర్థిక సహాయాన్ని గురించి శ్రీమతి గాంధి ప్రస్తావిస్తూ, నేపాల్ తన ప్రణాళికలో అత్యధిక ప్రాధాన్యం ఇచ్చిన అన్ని ప్రాజెక్టులలోను సహకరించగలుగుతున్నందుకు భారత్ సంతోషిస్తున్నదన్నారు.

అంతకుముందు నేపాల్ రవాణా, నీటిపారుదల, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కేదార్‌మన్ వ్యతీట్ శ్రీమతి గాంధికి స్వాగతం చెబుతూ భారత్ సహాయానికి నేపాల్ కృతజ్ఞతలను వ్యక్తంచేశారు.

—:o:—

గోవధ నిషేధం సమస్య

కేంద్ర మంత్రివర్గం పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 : గోవధను నిషేధించాలన్న సూచన సాకుగా రాజకీయ శక్తులు శాంతి భద్రతలను భంగ పరిచేందుకు గల అవకాశం ఇక్కడ సీనియర్ అధికారులను కలవర పరుస్తోంది.

గోవధను నిషేధించాలన్న సూచన కేవలం వాద ప్రతివాదాలకు సంబంధించిన విషయం కాదని ఇప్పుడు అంతా గుర్తించారు. డేరీయూనిట్ శాఖ, ఆహార, వ్యవసాయ శాఖ వ్యక్తం చేసిన అభిప్రాయాల దృష్ట్యా, మంత్రివర్గం ఈ సమస్యను మూలకుషంగా పరిశీలించవచ్చునని తెలుస్తోంది.

ప్రధాన మంత్రి నేపాల్ నుంచి తిరిగి వచ్చిన తరువాత ఈ సమస్యను పరిశీలించవచ్చునుకుంటున్నారు.

మంత్రివర్గం ఈ విషయాన్ని చర్చించిన పుడు, గోవధ నిషేధం కోరే ప్రదర్శనల పట్ల ఎలా వ్యవహరించాలన్న విషయమై కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు దేశాలు పంపుతుంది. (నాథన్)

ఢిల్లీలో ఏబంధరాజ్య త్రయ సభ

సన్నాహాలపై విదేశాంగ మంత్రుల ప్రాథమిక చర్చలు

న్యూయార్క్, అక్టోబరు 6: భారత్, పక్క ఆరబ్ రిపబ్లిక్ యునైటెడ్‌కాంగ్రెస్ విదేశాంగమంత్రులు నిన్న మరోసమావేశం జరిపి ఈ వెలాఖరులో న్యూఢిల్లీలో జరుగనున్న ఏబంధ రాజ్యత్రయ ఉపరాష్ట్రపతుల సన్నాహాల కార్యక్రమాన్ని పూర్తిచేశారు.

ఈ సమావేశానంతరం భారతవిదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ పత్రికలవారితో మాట్లాడుతూ తాను ప్రాథమిక చర్చలు జరిపామని, ఏ సమస్యలపై చర్చించుకునేది రాజ్యాధినేత లే నిర్ణయించుకొనవలసివున్నదని చెప్పారు.

ఇతర సమస్యలతోపాటు, వారు అంతర్జాతీయ పరిస్థితి, ద్వైపాక్షిక, త్రైపాక్షిక సమస్యలు ఆర్థిక సమస్యలను గురించి తప్పక చర్చించవలసివున్నదన్నారు.

అంతర్జాతీయ పరిస్థితులపై చర్చించినప్పుడు వియత్నామ్ సమస్యకు అధిక ప్రాధాన్యమివ్వడం జరుగుతుందని స్వరణ్‌సింగ్ పేర్కొన్నారు.

'చైనా. అమెరికాల యుద్ధాన్ని రష్యా కోరడం లేదు'

శ్రీ కొహ్లర్ వివరణ

వాషింగ్టన్, అక్టోబర్ 6 : మాస్కోలో అమెరికా రాయబార పదవిని విరమించి స్వదేశానికి తిరిగి వచ్చిన శ్రీ ఫాయిడ్ కొహ్లర్ విస్తృత పత్రికల వారితో మాట్లాడుతూ, అమెరికా చైనాల మధ్య యుద్ధం జరగాలని రష్యా కోరడం లేదని చెప్పారు.

ఉత్తర వియత్నాం ప్రభుత్వం శాంతి సంభాషణలు జరగాలని కోరే పరకు, వియత్నాం సమస్యపై రష్యా మధ్యవర్తిత్వం నెరపే అవకాశం లేదని ఆయన అన్నారు.

శ్రీ కొహ్లర్ అమెరికా విదేశాంగ శాఖలో ఉప మంత్రిగా నియమితులైనారు.

సోవియట్ ప్రజలు, ప్రభుత్వం అమెరికాలో కూడా యుద్ధాన్ని కోరడం లేదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి చేపల ఎగుమతి

మత్స్య పరిశ్రమ శాఖ పథకం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 6 : రాష్ట్ర మత్స్య పరిశ్రమలశాఖ చేపల ఎగుమతికి ఒక పథకం రూపొందించింది. దీనిని ప్రభుత్వ ఎగుమతుల ప్రోత్సాహక సలహాసంఘపు పరిశీలన నిమిత్తం పంపటం జరుగుతోంది.

ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌నుంచి చేపల ఎగుమతిని ప్రస్తుతం జరుగుతున్న 29టన్నులనుంచి 563 టన్నులకు పెంచాలని సంకల్పించారు. ఇందువలన రు. 28 లక్షలు విదేశీమారకద్రవ్యం ఆర్జించటానికి వీలవుతుంది.

1964—65లో 14 వేల పౌనుల, (రొయ్యలు చెడకుండా శీతల పద్ధతిలో భద్రపరచబడినవి) అమెరికాకు పంపాడు లేవుద్వారా ఎగుమతిచేయటం జరిగింది. తద్వారా రు. 56 వేల విదేశీమారక ద్రవ్యం లభించింది.

ఆంధ్రప్రదేశ్‌కు 600 వైశ్యల్ తీరం ఉన్నది. చేపలు పట్టుటకు యోగ్యమైన 12 వేల చదరపు వైశ్యల్ ప్రాంతం ఉంది. ఇందువలన చేపలు పట్టుటకు, ఎగుమతికి మంచి అవకాశం ఉన్నదని అంటున్నారు.

మత్స్యపరిశ్రమశాఖ ఎగుమతిని అభివృద్ధిచేసే సంకల్పంతో, విశాఖపట్నంలోరోజుకు 6 టన్నుల చేపలను శీతల పద్ధతిలో నిల్వచేయగల ఒక "ఫ్రీజింగ్ యూనిట్"ను నెలకొల్పుతున్నది. విశాఖలోనే 20 టన్నుల స్తోమతగల చేప్ ఫ్యాక్టరీ ఇదివరకే పనిచేయటం అరంభించింది. ఫ్రీజింగ్ యూనిట్ ఒక ఏడాదిలోపూర్తి కానున్నది. తాడేపల్లిగూడెంలోకూడా కొల్లేరు ప్రాంతానికి ఉపయోగపడుతున్న ఫ్యాక్టరీ ఒకటి పనిచేస్తున్నది.

తదనంతరం ఒకటిన్నర టన్నుల స్తోమతగల "ఒక ప్లేట్ ఫ్రీజరు"ను నెలకొల్పటంలో ఒక ప్రైవేటు ఫరంకి రాష్ట్ర మత్స్యపరిశ్రమ శాఖ సహాయం అందజేసింది. దఫాల వారీ పద్ధతిన్న, ఒక రిఫ్రిజిరేటర్ వ్యాన్‌ను కూడా ఆ ఫరానికి మత్స్యపరిశ్రమ శాఖవారు ఏర్పరుయింపారు.

ఇవి ముఖ్యంగా పులికాట్ సరస్సులో రొయ్యలను పట్టివేయటానికి ఉద్దేశించారు. పులికాట్ సరస్సులో ఏటా 120 టన్నుల రొయ్యలు లభ్యం కానున్నవని అంచనా.

కాకినాడలో సంవత్సరానికి రు. 8.14 లక్షలు బుణపడ్డాయి అందజేశారు.

మత్స్య పరిశ్రమశాఖ స్వయంగా రోజుకు ఆరటన్ను స్తోమతగల ఒక క్యానింగ్ ఫ్యాక్టరిని నెలకొల్పాలని అనుకుంటున్నారు.

చేపలను ఎక్కువగా పట్టుటకు ట్రాలరులను ఏర్పాటుచేయాలనికూడా మూడవ చేయబడింది. అన్ని పరికరాలతో 5 పెద్ద పడవలను నిశాఖ తీరంలోకాని కాకినాడ తీరంలోకాని ఉపయోగించాలని సంవత్సర మూడవ చేయబడింది.

అయితే, పథకంలో రు. 64 లక్షల ఖర్చుకు మాత్రమే వీలున్నది. ఇందులో అధిక భాగం ట్రాలరులను కొని, వాటిని పక్కమంగా ఉపయోగించటానికే ఖర్చుపోతుంది.

ఈ పథకం ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ప్రభుత్వ వాణిజ్య సంస్థను సముద్ర ఉత్పత్తుల ఎగుమతి ప్రోత్సాహక మండలిని ఈ విషయంలో సంప్రదించటం జరుగుతున్నది.

పనిలా శిఖరాగ్ర సభ

ఫిలిప్పీన్స్ ప్రకటన

మనిలా, అక్టోబరు 6: వియత్నామ్ సమస్య పై ఏడురాజ్యాల శిఖరాగ్రసభ ఈ నెల 24, 25 తేదీలలో ఇక్కడ జరుగుతుందని ఫిలిప్పీన్స్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

ఈ సమావేశం నేడేలు 28, 29 అని లోగడ ప్రకటించారు. అమెరికా సహా పార్టిసిపెంటింగ్ స్టేటులియా, న్యూజిలాండ్ ప్రతినిధులను ఫిలిప్పీన్స్ పిలుపునిచ్చి ఈ మార్పు జరిగినట్లు ఫిలిప్పీన్స్ విదేశాంగమంత్రి శ్రీ వాల్టర్‌సారయస్ తెలియజేశారు. ఈ శిఖరాగ్ర సభకు ఇతరదేశాల అధినేతలతోపాటు అమెరికా అధ్యక్షుడు జాన్సన్ కూడా హాజరవుతున్నారు.

భారత్ ప్రణాళికకు విదేశ సహాయం

ఆర్థికమంత్రి చౌధురి వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 6 : భారత చతుర్థ ప్రణాళికలో మొదటి సంవత్సరానికి సంబంధించి నిర్దిష్ట పథకాలకు ఇచ్చే సహాయం విషయమై పరిశీలన జరపుడానికి భారత్ ఋణదాతల బృందం నవంబర్ 8 లేదా 9 తేదీలలో సమావేశమవుతుందని అమెరికానుంచి తిరిగి వచ్చిన ఆర్థికమంత్రి శ్రీ జితేంద్రచౌధురి నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

ప్రణాళిక మొదటి సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టేతర సహాయం లభించడంలో మందకొడితనం విషయమై ప్రశ్నించగా దానికి ఇచ్చిన హామీనుంచి ఎవ్వరూ వెనుకంజవేయడం లేదన్నారు. ప్రాజెక్టేతర సహాయం ఈ విధంగానే వచ్చే సంవత్సరంకూడా కొనసాగవచ్చునన్నారు. ఈ విషయమై ఎవరితోను ప్రస్తావించలేదని తన అభిప్రాయం మాత్రమే వెలిబుచ్చుతున్నాని శ్రీ చౌధురి చెప్పారు.

ప్రణాళిక మొదటి సంవత్సరానికి90 కోట్లు డాలర్లు సహాయం చేస్తామని లోగడ హామీ యివ్వడం జరిగింది.

దేవ విదేశీ ఋణాల చెల్లించే విషయంలో కొత్త ఏర్పాట్లకు భారత్ చేసిన ప్రతిపాదనకు కొన్ని దేశాలు సమ్మతించాయని అందునా ప్రత్యేకించి కెనడా, బ్రిటన్‌లు, సుముఖంగా ఉన్నాయని ఆయన అన్నారు.

గత నెలలో వాషింగ్టన్‌లో జరిగిన ప్రపంచ బ్యాంకి, ఐ.ఎం.ఎఫ్‌ల సమావేశాలకు హాజరైన భారత ప్రతినిధివర్గానికి శ్రీ చౌధురి నాయకత్వం వహించారు. హంగ్రేరియేలో జరిగిన కామన్వెల్త్ ఆర్థిక మంత్రుల సమావేశానికికూడా శ్రీ చౌధురి హాజరయినారు.

నవంబర్ సమావేశంలో నిర్దిష్ట పథకాలకు సహాయంచేసే విషయం, ఋణాల చెల్లించడంలో కొత్త ఏర్పాట్ల విషయం ఋణదాతల బృందం వారు పరిశీలిస్తారని తాను భావిస్తున్నానని వారు ఒక నిర్ణయానికి రాగలిగేది లేనిది నేను చెప్పలేను అని శ్రీ చౌధురి చెప్పారు.

చతుర్థ ప్రణాళికకు విదేశ సహాయం విషయంలోగల అవకాశాలపైన, ప్రణాళిక విషయమై పునరాలోచించడం జరగుతుందా అని ప్రశ్నించగా దీనికు చెప్పడం సాధ్యంకాదన్నారు. మేము ఈ సంకల్పం విషయం అలోచిస్తున్నాము. వచ్చే సంవత్సరం సహాయ దేశాల పరిస్థితి ఏమిటో అదేమి కేవలం వూహాగానగా ఉంటుందని, అ విధమైన వూహాగానాలు చేయడం తనకు ఇష్టంలేదని ఆయన అన్నారు.

ప్రపంచ బ్యాంకును, ఋణదాతల బృందాన్ని చతుర్థ ప్రణాళికకు సహాయం చేసే విషయంలో సంప్రతించడానికి తాను అమెరికా వెళ్లలేదన్నారు. అందువల్ల సహాయం లభించే అవకాశాలు తక్కువగా ఉన్నాయని, ప్రణాళికను మరల పునర్వ్యవస్థీకరించాలని చేసు వూహాగానం చేసి చెప్పడం దాపరి కాగలదని శ్రీ చౌధురి అన్నారు.

ప్రణాళికను సూర్పు చేయడానికి అంశాలు లేవన్నారు. ఈ అంశాలపై నిర్ణయం తీసుకొనే ముందుగా మంత్రివర్గం సమగ్రంగా చర్చించవలసి ఉంటుందన్నారు.

ప్రస్తుతం అమలవుతున్న విధానాలను ఋణదాతల బృందం పూర్తుచేస్తారా అని ప్రశ్నించగా అమలవుతున్న విధానాలను మార్పు చేసే విషయం తనకు తెలియదని శ్రీ చౌధురి అన్నారు. అయితే ప్రస్తుతం అమలవుతున్న విధానం అయిదు సంవత్సరాలు కొనసాగుతుందా అన్న విషయం తాను చెప్పలేనన్నారు. మార్పు చేసే అవకాశాలు లేవని ప్రపంచ బ్యాంకి వారితనకు చెప్పారన్నారు.

విజయవాడలో బియ్యం ధర

పాతరేటుకు మిల్లర్లద్వారా అమ్మకం : ముఖ్యమంత్రిహామీ

విజయవాడ, అక్టోబరు 6 : బియ్యపు ధరకిలో 69 పైసలకు అమ్మాలని మిల్లర్ల సమావేశంలో నిర్ణయించిన మిల్లర్లు సోమవారం నుంచి యిరువర్గాల కమ్యూనిస్టులు యాత్రతో యిక్కడ సుబ్బయ్య తి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి మెమొరాండం సమర్పించారు.

మితవాదుల తరపున శ్రీయుతులు కృష్ణ గడ్డ, లాజగోపాలరావు, దానవ నాగభూషణం, అతివాదులతరపున శ్రీయుతులు బూరగడ్డ సీతారామయ్య, శివరావు, అప్పారావు సుబ్బయ్యతితో మెమొరాండం సమర్పించారు.

మెమొరాండం సమర్పించిన శ్రీ కాకుబుగడ్డ రాజగోపాలరావు విలేకరులవద్ద మాట్లాడుతూ "విషయం అర్థమయిందికదా" అని ముఖ్యమంత్రి అన్నారు.

తరువాత ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి సుబ్బయ్య మంత్రిని కలుసుకొని 'కమ్యూనిస్టుల ఆందోళన బియ్యం గురించి విచారిస్తారు ?' అని ప్రశ్నించగా, ముఖ్యమంత్రి "ఇంతా తెలిసిందే కదా! రాజకీయాలేకదా!" అన్నారు.

ధరల విషయం ప్రస్తావించి ముఖ్యమంత్రి "మిల్లర్లవద్దనున్న సరుకును, యిప్పటికంటే రేటుకు అమ్మించడానికి కలెక్టరు హామీఇస్తారు కదా! ఆ విషయం ఒక అంగీకారానికి రావటం కూడా జరిగిందికదా!" అన్నారు

సిటీ కాంగ్రెసు కమిటీ తరపున జిల్లాకలెక్టరుకు బియ్యంధర విషయంలో యినివరలో మెమొరాండం సమర్పించబడింది.

తరువాత ముఖ్యమంత్రి జిల్లాకలెక్టరు శ్రీ జయకర్ పి. జానకిరామ్, సబ్‌కలెక్టరు శ్రీ ఎం. ఎస్. రాజాజి, ఎం. పి. శ్రీ టి. సాన్నయ్యతో సమావేశమవుతారు.

పట్టణంలో పరిస్థితి అదుపులోనే ఉందని వారు ముఖ్యమంత్రికి వివరించారు

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి యాత్రతో పెనుగుబల్లి నుండి మద్రాసు వెళ్లారు. రైల్వేస్టేషనుకు అంతా కాంగ్రెసు, సిపిఐ, అతివాద కమ్యూనిస్టులమయంకాయింది. బియ్యం 69 పైసలకు అమ్మించాలి అని ఒక వైపునుండి అతివాద కమ్యూనిస్టులు, వేరొకవైపునుండి మితవాద కమ్యూనిస్టులు నినాదాలు చేస్తూండగా, మధ్యలో ముఖ్యమంత్రికి వెలుపలేవున్న కాంగ్రెసు కార్యకర్తలు "బ్రహ్మానందరెడ్డి జిందాబాద్", "బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం వర్ధిల్లాలి", "కాంగ్రెసుపార్టీ కిజై" అని పెద్ద పెట్టున నినాదాలుచేశారు. ఈవిధంగా సుమారు పావుగంటసేపు నినాదాలు, ప్రతినినాదాలు సాగాయి.

ఆహార కార్పొరేషన్ బియ్యం సరఫరా నిర్వహించటంవల్లనే బియ్యంధర పెరిగిందని, యిప్పుడు కిలో 80 పైసలు అయిందని, అందువల్ల బియ్యం సరఫరా ఆహారకార్పొరేషన్ నుండి తొలగించి, మిల్లర్లకు, బియ్యం వర్తకులకు అప్పచెబితే బియ్యంధర తగ్గిపోతుందని ప్రజాసామాన్యం అనుకుంటున్నమాట.అందుకు అనుకూలంగానే కమ్యూనిస్టువర్గాలుకాని, జనసంఘం, స్వతంత్రపార్టీలుకాని ఆహార కార్పొరేషన్‌ను రద్దుచేయాలని కోరుతూ వచ్చాయి.

ఇప్పుడు కలెక్టరు యిచ్చిన హామీప్రకారం యీనెల 15 వ తేదినుండి బియ్యం సరఫరా మిల్లర్లద్వారానే జరుగుతుంది. ఆహార కార్పొరేషన్ ప్రవేశించకముందువున్న రేటు 73 పైసలకు అమ్మబడుతుంది.

ఈ యాత్ర స్టేషన్‌లో ముఖ్యమంత్రిని కలు

నాగార్జునసాగర్ వీరాడుగా మద్రాసు హైదరాబాద్ రైలు

దక్షిణ మధ్యరైల్వే పి. సి. ఎం. శ్రీ పార్థసారథి ప్రకటన

విజయవాడ, అక్టోబర్ 6 : నాగార్జునసాగర్ ఒంగోలు మీదుగా మద్రాసు, హైదరాబాద్ రైలు సర్వీసు నడుపుతూ హైదరాబాద్‌కు రైలు వేయటం సంబంధించి సమస్యలను ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి చేసిన ప్రతిపాదన రైల్వే బోర్డు ఆమోదంతో పర్యటనలో ఉన్నారు. ఈ రోజు ఇక్కడ దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మేనేజరు శ్రీ పి. సి. ఎం. పార్థసారథి పత్రికా ప్రతినిధులతో గోష్ఠిలో ప్రకటించారు.

పర్యటించటం ఒక మంత్రిగా తాను పని చేస్తున్నట్టని ఆయన వివరించారు.

శ్రీ పార్థసారథి నూతన రైల్వే మంత్రులపై పి.సి.ఎం. గా పార్టీతరఫున తరువాత, మొట్టమొదటిసారిగా విజయవాడ డివిజన్ వ్యవహారాలు పరిశీలించి పరిచయం చేసుకోవటానికి ఈ రోజు ఇక్కడికి వచ్చారు. డివిజనల్ మేనేజరు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ టి. ఎస్. సి. పి. స



ఏస్టెలా

ఏస్టెలాను
సరసమైన ధరకే కొనండి
'113' స్టాండర్డ్ సైజు :
62 పై. * ప్రతిసెట్టు.
'113' మీడియమ్ సైజు :
55 పై. * ప్రతిసెట్టు.
* స్థానికపన్నులను మినహాయించి
పేటలో మీ దేవికాను
ఏస్టెలా బ్యాటరీస్ లిమిటెడ్

ఈ
అచ్చివచ్చిన నోటు
I.O.B. కి
పెడుతుంది

... అర్థిత అది బాగా ఎక్కువగా పెరిగి వా భావి జీవితానికి ఉపయోగపడుతుంది. కొన్ని కరెన్సీ నోట్లు చాలా అదృష్ట మైనవి. వెంటనే అర్థ కావవు. అటువంటి నోట్లను కనిపెట్టి భద్రపరచడానికి అలవికి పంపబడును. మీరుకూడా అచ్చివచ్చిన నోట్లను ఐఒబిలో కూడబెట్టండి. ఆ కూడబెట్టే విధానమెట్లు? వెంటనే మీకు అవసరంలేని వస్తువులను కొనడం వాయిదా వేయాలి. నేడూ మీ భావి జీవితంలోనూకూడా మీకు అచ్చివచ్చిన నోట్లు అదృష్టాన్ని తీసుకువస్తాయి. ఐఒబి మీకు సేవింగ్స్ బ్యాంక్ అకౌంటు, రెకరింగ్ డెపాజిట్ అకౌంటు, అధికంగా వడ్డీ రేటును గిట్టించే సౌకర్యాలను కలిగిస్తుంది. "ఎక్కువ ఆదా చేయుట ఎట్లు" అనే కరపత్రమునకు మీ దగ్గిరి ఐఒబి బ్రాంచిని కలవండి.

ఐఒబి మీ పరిచయానికి ఎంత చిన్నదైనా మీ సేవకు పెద్దదే.

ఇండియన్
ఓవర్‌సీస్
బ్యాంక్
లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు: 151 చాంబర్స్ రోడ్డు, మద్రాసు-3
M. Ct. ముత్తయ్య చెట్టియార్
K. M. సంజప్ప జనరల్ మేనేజర్

బు సకుపకుండలి

ఐ. ఒ. బి బ్రాంచీలు

విజయవాడ : సుబ్రహ్మణ్యేశ్వరి అపార్టుమెంట్సు, 27—6—32 ప్రకాశం రోడ్డు గవర్నరుపేట.
ఏలూరు : పైప్రో బజారు.
గుంటూరు : లాడిలుసీ ఫాంబీ అఫ్ కామర్స్ బిల్డింగ్, పైప్రో ట్రంకు రోడ్డు 5—37—116, 4వ లైను, బ్రాడీపేట.
హైదరాబాదు : 5—1—743 బ్యాంకుపేట, సుల్తాన్‌బజార్.
కాకినాడ : 14/28—1—7B, మెయిన్ రోడ్డు,
మచిలీపట్నం : 22/391, జగన్నాథపురం.
నెల్లూరు : 14/286, ట్రంక్ రోడ్డు,
రాజమండ్రి: 15/218, పైప్రో
విశాఖపట్నం : 26—15—2 పెద్దరోడ్డు, వి. ఆర్. ఓ. ప్రక్కన.



ప్రతిరోజు తుంగభద్ర దిగువ కాల్వలోకి దొర్లివడి నీటిసరఫరాకు అంతరాయం కల్పించిన గుండెలు

మార్కెట్ ధరలు

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, 7—10—66: విజయవాడ రిజిస్టర్ అసిస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు 6—10—66 నాడు అందజేసిన ఉత్పత్తి దారుల నుండి కొనుగోలుచేయు టోకు ధరలు (ఒక క్వింటాల్ 100 కిలో గ్రాములు లేక 220 పౌండ్ల పౌనులు).

ధాన్యం

నంబర్లు :	75 కి.	100 కి
విజయవాడ	రు. 35.25	47.00
కాకినాడ	35.25	47.00
చిత్తూరు	—	—
అక్కుళ్లు :		
విజయవాడ	29.25	39.00
తాడేపల్లిగూడెం	29.25	39.00
కాకినాడ	29.25—39.00	
ఆముదాలవలస	—	—
నువ్వుకృష్ణ, కాటు స్టైల్ తాడేపల్లిగూడెం	32.25	43.00
నువ్వులు :		
ఆముదాలవలస	—	—
మొలకొలుకులు :		
నెల్లూరు	35.25	47.00

మిల్లు బియ్యం

నంబర్లు	100 కి.
విజయవాడ	76 02
కాకినాడ	76.02
అక్కుళ్లు :	
విజయవాడ	63.45
తాడేపల్లిగూడెం	63.45
కాకినాడ	63.45
ఆముదాలవలస	—
నువ్వు కృష్ణ కాటుకలు :	
తాడేపల్లిగూడెం	69.73
నంబర్లు : చిత్తూరు	-
నువ్వులు : ఆముదాలవలస	—
మొలకొలుకులు: నెల్లూరు	76.02

పేరుశనగ

కాయలు : విజయవాడ	—
నంద్యాల	—
ఆదోని	130.00
విజయనగరం	90.00
నువ్వు . విజయవాడ	193.75
నంద్యాల	-
ఆదోని	194 00
విజయనగరం	193.33
నూనె: విజయవాడ	410.50
నంద్యాల	-
ఆదోని	420.00
విజయనగరం	400.00

అపరాలు

కందులు: విజయవాడ	78.00
గుంటూరు	82.00
ఆముదాలవలస	—
పెసలు: విజయవాడ	120.00
గుంటూరు	120.00
ఆముదాలవలస	117.00
పెసలు: విజయవాడ	97.50
గుంటూరు	98.00
ఆముదాలవలస	93.00
విశాఖపట్నం	—
శనగలు : విజయవాడ	145.00

జొన్నలు

అనంతపురం తెల్లవి :	61.21
నంద్యాల పచ్చవి :	—

బెల్లం

పిఠాపురం :	మొదటిరకం	116.00
	మూడవరకం	96.00
చిత్తూరు :	మొదటి రకం	—
	మూడవరకం	70.00
తాడేపల్లిగూడెంలో :	మొదటిరకం	99.00
	రెండవరకం	85.00
	మూడవరకం	86.00
అమలాపురంలో :	మొదటిరకం	92.50
	మూడవరకం	87.50

Printed and Published for Nageswara Rao Estates Private Ltd by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar Vijayawada-3 Editor : S Sambha Prasad, Phone : Vijayawada 5667, 5226.

రంజీట్రోఫీ క్రికెట్:

జమ్మూ-కాశ్మీర్ పై రైల్వేస్ గెలుపు

శ్రీనగర్, అక్టోబర్ 7 : ఇక్కడ నడ మవారు రోజులుగా జరుగుతున్న రంజీ ట్రోఫీ క్రికెట్ పోటీలో రైల్వేస్ జట్టు నేడు జమ్మూ—కాశ్మీర్ జట్టును ఇన్నింగ్స్ 60 పరుగుల తేడాతో వోడించింది.

జమ్మూ—కాశ్మీర్ జట్టు తన రెండవ ఇన్నింగ్స్‌లో 80 పరుగులకు ఆలౌట్ అయింది. రైల్వేస్ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో అయిదు వికెట్ల నష్టానికి 257 పరుగులు తీసి డిక్లేర్ చేసింది.

జమ్మూ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 117 పరుగులు లభించాయి.

ఫుట్ బాల్ లో మైసూర్ జట్టు గెలుపు

ధార్వాడ్, అక్టోబర్ 7 : ఇక్కడ కర్ణాటక విశ్వవిద్యాలయం ఆవరణలో జరిగిన దక్షిణ మండలం అంతర్విశ్వ విద్యాలయాల ఫుట్‌బాల్ పోటీలో క్వార్టర్ ఫైనల్స్‌లో మైసూరు జట్టు మెన్సు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం జట్టుపై 9—1 గోలులతో వోడించింది.

నిన్నటి పోటీలో బెంగుళూరు జట్టు మద్రాసు జట్టును 4—1 గోలులతో వోడించింది.

డి. సి. ఎం ఫుట్‌బాల్ పోటీలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 : డి. సి. ఎం. ఫుట్‌బాల్ పోటీలో ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టు నిన్న డి. ఇ. జరూర్కీ జట్టును 3.0 గోలులతో వోడించింది. క్వార్టర్ ఫైనల్స్‌లో జలంధర్ లీడర్స్ క్లబ్ జట్టుకు ఆంధ్రప్రదేశ్ పోలీసు జట్టుకు పోటీ ఉంటుంది.

వాలీబాల్ సెమీఫైనల్స్‌లో ఆంధ్రప్రదేశ్ జట్టు

హైదరాబాదు, అక్టోబర్ 7 : అఖిల భారత తంతి, తపాలా సిబ్బంది వాలీబాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు నిన్న మహారాష్ట్ర జట్టును 15—8, 15—9 పాయింట్లతో వోడించి సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నది. ఆంధ్ర జట్టులోని జమీల్ అహ్మద్, జ్ఞానేశ్వర్, రామ్‌మోహన్, వెంకటరెడ్డి చక్కగా ఆడారు.

ఫెదర్ వెయిట్ కి రాయప్పచే కొత్త రికార్డు

శ్రీ కె. అప్పారావు "కృష్ణశ్రీ"గా ఎన్నిక

గుడివాడ, అక్టోబరు 4 : ప్రభుత్వపుష్టిణి చల్లా వెయిట్‌లిఫ్టింగ్ మరియు శరీరసౌష్ఠవ పోటీలు ఈ నెల 2 వ తేదీన గుడివాడలో గుడివాడ వెయిట్‌లిఫ్టర్స్ అసోసియేషన్‌వారి ఆధ్వర్యమున శ్రీ వెంకటేశ్వర కళామందిర మందిరములో జరిగినవి. పోటీలను శ్రీ కటారి సత్యనారాయణరావు (టవుల్‌సెంట్రల్ ప్రెసిడెంటు) గారు ప్రారంభించిరి. బహుమతిప్రదాత సభకు శ్రీ సత్యకుమార్ (డబ్బింగ్ ఆర్టిస్టు) గారు అధ్యక్షత వహించారు. డా. శ్రీమతి పంచాటిశల్యమ్మ బహుమతిప్రదానం చేశారు. శ్రీ కామినేని ఈశ్వరరావు వెయిట్ లిఫ్టింగ్‌లో తమ అనుభవాలను వివరించారు. ఆంధ్ర లాఫ్రస్ వ్యాయామ సితారహులు శ్రీ శిష్టాల సూర్యనారాయణగారి పాల్గొని తమ అనుభవాలు లిఖించారు. స్టేట్ భారతజేత వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఆంధ్రకు మొదటిస్థానం తేవడానికి యత్నించాలని కోరారు. శ్రీ పమ్మిరి రామకృష్ణారావు వందన సమర్పణ చేశారు.

పోటీ ఫలితములు:

ఫ్లై వెయిట్: 1) శ్రీ యం. వెంకటేశ్వరరావు: (పటమట) 238పౌండ్ల కె. జి. 2) శ్రీ పి. రాధాకృష్ణ, (పటమట) 3) వి. వెంకటరావు (పటమటలంక).

బాంటమ్ వెయిట్: 1) శ్రీ యస్. మాకలరాజు (గుడివాడ) 180 కె.జి.లు. 2) శ్రీ కె. పూర్ణచంద్రరావు (పటమట) 3) శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహమూర్తి (మారుతీవ్యాయామ శాల విజయవాడ)

ఫెదర్ వెయిట్: 1) శ్రీ కె. రాయుడు (విజయవాడ) 277 కె. జి. 2) శ్రీ కె. బాబూరావు (విజయవాడ), 3) శ్రీ ఎన్. వి. దాస్ (పటమట)

లైట్‌వెయిట్: 1) శ్రీ ఎన్. మాణిక్యాలరావు (గుడివాడ) 207పౌండ్ల కె. జి. 2) శ్రీ పి. సాంబమూర్తి (పటమట) 3) శ్రీ కె. వెంకటేశ్వరరావు (గుడివాడ)

మిడిల్‌వెయిట్: 1) శ్రీ కె. శంకరయ్య (తుమ్మలపల్లి) 227పౌండ్ల కె. జి. 2) శ్రీ పి. సాంబమూర్తి (పటమట) 3) శ్రీ కె. వెంకటేశ్వరరావు (గుడివాడ)

మిడిల్ హెవీ: 1) శ్రీ కామినేని ఈశ్వరరావు (పల్లెపాలెం) 372 పౌండ్ల కె. జి. 2) శ్రీ పి. సాంబమూర్తి (పటమట)

హెవీ వెయిట్: మీడియా లేదు.

శరీర సౌష్ఠవము:

సిల్వర్ మెడల్: 1) శ్రీ ఎం. ఎస్. ఎస్. శంకరరావు (మారుతీ వ్యాయామశాల, విజయవాడ) 2) శ్రీ ఎ. వెంకటరావు. (పటమట) 3) శ్రీ ఎ. నూర్యనారాయణ(గుడివాడ)

మిడిల్‌వెయిట్: 1) శ్రీ కె. అప్పారావు... (విజయవాడ) 2) శ్రీ పి. కృష్ణమోహన్ (మారుతి వ్యాయామ కళాశాల విజయవాడ) 3) శ్రీ వి. ఉమామహేశ్వరం.. (మారుతి వ్యాయామశాల విజయవాడ)

టాల్‌మన్: 1) శ్రీ ఎన్. వి. దాస్ (పటమట) 2) శ్రీ కె. వెంకటేశ్వరరావు (గుడివాడ) 3) శ్రీ ఎన్. వి. ఎల్. నరసింహమూర్తి (మారుతి వ్యాయామశాల విజయవాడ)

ఈ పోటీలలో మొత్తం బిల్లనుండి 32 మంది యువకులు పాల్గొన్నారు.

అంతర్ యూనివర్సిటీ టేబుల్ టెన్నిస్ పోటీలు

కొలంబో అక్టోబర్ 5 : సెరడినియాలో అక్టోబర్ 9 నుండి ప్రారంభం కానున్న ఆఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయ టేబుల్ టెన్నిస్ పోటీలు అక్టోబర్ 11వ తేదీన వాయిదా పడినవి.

సింహళంలో జరగే ఈ పోటీలు అక్టోబరు 13కి వూర్తి అవుతాయి. కొన్ని భారత విశ్వవిద్యాలయాలు చేసిన అభ్యర్థన పురస్కరించుకొని ఈ పోటీలు వాయిదావేశారు.

ఇస్లాం నిర్మూలనకు రెడ్ గార్డ్‌ల ఉద్యమం

న్యూఢిల్లీ, అక్టోబర్ 7 :

ఇస్లాం మతాన్ని రూపుమాడటానికై పీకింగ్‌లోని రెడ్ గార్డ్‌లు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు యిక్కడికు అందుతున్న వార్తల వలన తెలుస్తున్నది.

"ఈ దేవుడు అన్న మాటే వొద్దూ లేదు" అన్న ఇస్లాం మతబోధకు నాలు తీసివేసి రుగుకి బాలూనా "మావో బోధనలు అన్న మాటే బోధనలు లేవు" అన్న ప్రచారాన్ని తగిలిస్తున్నారట.

రెడ్‌గార్డ్‌లు, యీ మధ్యన చేతి నిండ్రులు తమ చేతులలో పట్టుకొని పూచేటట్టున్న అట్టలలో 10 అంశాలుగల నినాదాలు వున్నాయట. వీటిలో మావో చెప్పిన "అభివృద్ధినిరోధక శక్తులు వాటంతట అవేరాలిపోవు, వాటిని ప్రజలు తొలగింపాలి." అన్న నినాదం కూడా ఉన్నదని తెలుస్తున్నది.

ఇస్లాంపైనా, ఇస్లాంమత దేవాలయాల పైనా యిస్లాం మతగురువులపైనా రెడ్ గార్డ్‌లు తీవ్రంగా అణచివేత చర్యలు తీసుకొంటున్నట్లు, యీ వార్తలు వలన తెలుస్తున్నది.

రెడ్‌గార్డ్‌లు తమ పని నినాదాలలో యీ క్రింది అంశాలు ఉన్నాయి. ఇస్లాం సంస్థలను వెంటనే రద్దుచేయాలి. ఇస్లాం దేవాలయాలన్నింటిని మూసివేసి, స్వాధీనం చేసుకొని ప్రజాస్వభావం చెయ్యాలి. ముస్లింలకు గల ప్రత్యేక హక్కులన్నిటిని రద్దుచేసి వారు కూడ కార్మిక శిక్షణాలలో పాల్గొనేటట్టు చేయాలి. శుక్రవారం నాడు ప్రార్థనలు చేసే ప్రార్థనలు, అంటే చదవటం నమాజులు నంజర్చించటంవంటి అలవాట్లన్నిటిని మహమ్మదీయులు అప్పించాలి. చివరిలో అనంతరంగాన్ని సూచిస్తే పలికించేటి, నమాజి కట్టడం మానివేయాలి.

"ఇస్లాం మతంలోని మూఢ నమ్మకాలను నాశనం చేసే ప్రయత్నం యిది" అని యీ పర్యం తమ నినాదాలతో పెల్కొంటూ, వైదాలో సాగుతున్న సాంస్కృతిక విప్లవంలో భాగమని అన్నారు.



పంతుల శ్రీ. గోపాలాచార్యులవారి
ఓ జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం ప్రైవేటు లిమిటెడ్
మదరాసు-17

హోమియోపతి

తెలుగులోనూ ఆంగ్లంలోనూ హోమియోపతి పుస్తకాలు మరియు మందులు లభ్యమవుతాయి. వైద్యశాస్త్రమునందు 'B' రిజిస్ట్రేషనుగలవారిచే నడిపింపబడుతూ ఇవి పిల్లలకు ఉపయోగపడునవి. వివరములకొరకు తెలుగు ప్రొస్పెక్టస్ కొరకు ఈ దిగువ అడ్రసుకు వ్రాయండి.

ది ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతీ
6, స్ట్రింగర్సువీధి, మద్రాసు—1.

ఆంధ్రప్రదేశ్ సుబ్రహ్మణ్యము
[illegible]
[illegible] 31—10—66 [illegible] 3 గంటలకు "[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] 10—20 [illegible] 1—10—66 నుండి 23—10—66 [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] $2 [illegible] రు. 700
(సం.) [illegible] [illegible],
[illegible], 30—9—66 } స్టేట్‌బోర్డ్ ఆఫీస్, ఆంధ్రప్రదేశ్.

8-10-66 నుండి
విజయవాడ - నవరంగ్‌లో



"మాయా"
రోజూ 3 ఆటలు
8 గం., 9 అది ఉదయం ఆటలు కలవు
త్వరలో శ్రీలామపోలో,
• వైజాగ్ • గుంటూరు • నెల్లూరు.

నేడే చూడండి!
మ్యాట్నీలతో ప్రారంభం

మాలాసిన్హా.ధర్మేంద్ర.తనూజా
రెహమాన్.జిలీవాకర్ నటించిన గురుదత్ ఫిలిమ్స్
బహారెఫిర్ భీ ఆయేగీ
వసంతం మళ్లీ వస్తుంది!
సంగీతం ఓ.పి.నయ్యార్
ఉత్కళకు సాహెబ్ తీఫ్
రాయల్ ఫిలిమ్స్ రిలీజ్
VIJAYA

* వెంకటేశ్వర పిక్చర్ పాలెస్ ... గుంటూరు
* రాజకుమారి ... విజయవాడ